# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 25 మే 2025 సంపుటి : 23 సంచిక : 348 పేజీలు : 12 వెల : రూ.4.00

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## గోదావరి జలాలను ఎత్తుకుపోతుంటే చూస్తారా?

- బనకచర్లకు అనుమతతితో తెలంగాణకు బిజెపి ద్రోహం
- దీనిపై వెంటనే కేంద్రాన్ని, ఎపిని నిలదీయాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్



**హైదరాబాద్:** తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనేజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బిజేపీ ఎంపీలు, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉండి ఏం లాభమని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రుణం తీసుకుంటే, ఎఫ్‌ఆర్‌బీఎం కింద రికవరీ పెట్టారు, కానీ బనకచర్ల విషయంలో -మిగతా 2లో

- పదేళ్లు దెయ్యంలా తెలంగాణను పట్టి పీడించారు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు...
- ఆ చేదు జ్ఞాపకాలను ప్రజలు ఇప్పుడిప్పుడే మరిచిపోతున్నారు
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే మాపై దుష్ప్రచారం
- బీజేపీతో చేసుకున్న చీకటి ఒప్పందంతోనే కాంగ్రెస్ పై విమర్శలు
- తీరు మార్చుకోవాలంటూ బీఆర్ఎస్ నేతలకు మంత్రి శ్రీధర్ బాబు హితవు



హైదరాబాద్ : అధికారంలో ఉన్నపుడు అపవిత్రంగా కనిపించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ)... ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు పవిత్రంగా కనిపిస్తుందా..? అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇప్పుడు పొగుడుతున్న దర్యాప్తు సంస్థే గతంలో కవితపై కేసు నమోదు చేసిన సంగతిని మర్చి పోయారా..? అంటూ ఎద్దేవా చేశారు. ఆధారాల్లే కుండా అక్రమంగా

# అప్పుడు 'ఈడీ' అపవిత్రం

# ఇప్పుడు పవిత్రమా?

కేసులు నమోదు చేయడాన్ని సమర్థిస్తున్నారా... లేదా..? అని చెప్పాలని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 60 ఏళ్ల కలను సాకారం చేస్తూ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే... పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను దెయ్యంలా పట్టి పీడించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ నియంతృత్వ పాలనతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆ పార్టీ నాయకులకు కాంగ్రెస్ ను విమర్శించే హక్కు లేదన్నారు. ఆ చేదు జ్ఞాపకాలను తెలంగాణ ప్రజలిప్పుడిప్పుడే మరిచిపోతున్నారన్నారన్నారు.

**ఆ చీకటి ఒప్పందమేంటి...?**

"ఈడీ"ని పావుగా చేసుకొని కేడర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కాంగ్రెస్ అగ్ర నాయకులపై బీజేపీ పెడుతున్న అక్రమ కేసులను బీఆర్ఎస్ నాయకులు సమర్థించడం వెనుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మార్గ నిర్దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. ఇలాంటి తరుణంలో ఆధారాల్లేకుండా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా... ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ బీజేపీ పెడుతున్న అక్రమ కేసులపై స్పందించాల్సిన అవసరం రాహుల్ గాంధీకి లేదన్నారు. ఆయన గురించి మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ ఎస్ నాయకులకు లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ -మిగతా 2లో



## ఘాట్‌రోడ్డులో ఘోర ప్రమాదం

**-లారీ,కారు ఢీకొని నలుగురు మృతి**

కడప : కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వల చెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమా దం చోటు-చేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుం డగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వల చెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై



## మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

**-హోం మంత్రి వంగలపూడి అనిత**

విశాఖపట్నం: భారత్‌లో సంప్రదాయం గా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నా రు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపా డుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి,



## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

**-ఇద్దరు మావోయిస్టుల మృతి**

రాంచీ : జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగి న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం తెల్లవారుజా మున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పు ల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందా రు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పుపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## వికసిత్ భారత్ లక్ష్య సాధనలో

# మాది కీలక భూమిక

- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంత లక్ష్యాలు
- అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రసంగం



**న్యూఢిల్లీ:** వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించి నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి -మిగతా 2లో

## కేంద్ర, రాష్ట్రాలు

# టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

- మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి
- నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ
- సిఎంలతో పిచ్చాపాటిగా చాయ్ కబుర్లు





**న్యూఢిల్లీ :** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే.. ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి ఆయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడించింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడించారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు.. భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ -మిగతా 2లో

## ప్రణాళికాబద్ధంగా యువతకు

# ఉపాధి కల్పన చర్యలు

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క
- 80కు పైగా కంపెనీలలో 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ
- 100 కోట్లతో వైరా ప్రాంతానికి సాగునీరు అందించే రాజీవ్ కెనాల్ పూర్తి చేసాం
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం





వైరా : వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సి.ఎం.యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేలకు పైగా మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలిఉద్యోగ మేళాలో 80 కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు -మిగతా 2లో

## మా పార్టీలో

# అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది


- పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు
- అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు
- మా పార్టీలోనూ రేవంత్ కోవర్టులు ఉంటే ఉండొచ్చు
- కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కెటిఆర్



హైదరాబాద్ : పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు -మిగతా 2లో

## వంశీ రెండ్రోజుల

# కస్టడీ పూర్తి



**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రెండు రోజుల కస్టడీ పూర్తి అయ్యింది.. రెండు రోజుల పాటు నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వంశీని కంకిపాడు పోలీసులు ప్రశ్నించారు.. నకిలీ పట్టాల వ్యవహారంపై వంశీ నుంచి వివరాలు సేకరించారు.. అయితే, రాత్రి కంకిపాడు పోలీస్ స్టేషన్‌లోనే ఉన్న వల్లభనేని వంశీ అస్వస్థతకు గురికావడం.. ఆస్పత్రికి తరలించడం.. ఆ తర్వాత మళ్లీ పీఎస్‌కు తీసుకొచ్చి ప్రశ్నించడం జరగగా.. మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఇక, రెండు రోజుల కస్టడీ కూడా పూర్తి కావడంతో.. కంకిపాడు పోలీస్ స్టేషన్ నుంచి వంశీని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు కంకిపాడు పోలీసు లు.. వల్లభనేని వంశీకి -మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి...

### గోదావరి జలాలను
## ఎత్తుకుపోతుంటే చూస్తారా?

మాత్రం అందుకు భిన్నంగా 50శాతం ఎఫ్ఆర్బీఎం పరిమితి మించి రుణం తీసుకునేందుకు పర్మిషన్ ఇచ్చారు. తెలంగాణపై సవతి తల్లి ప్రేమ, ఆంధ్రప్ర దేశ్పై వరాల జల్లులు కురిపిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. నాటి సమైక్య పాలకులు పోతిరెడ్డిపాడుతో కృష్ణా జలాల అక్రమ తరలింపుకు ప్రణాళిక వేస్తే, నేటి కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడికి మార్గం సుగమం చేస్తున్నారు. కేంద్రాన్ని నిలదీయలేరు, ఏపీతో పోరాటం చేయలేరు. చేతగాని ప్రభుత్వం వల్ల తెలంగాణ నష్టపోయే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారాయి. నీతి అయోగ్ సమావేశానికి హాజరవుతున్న ముఖ్యమంత్రి ఏపీ అక్రమ ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించి, ఏపీ జల దోపిడిని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కేంద్ర, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా పనిచేయాలి

సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ- తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది.జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫొటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ.. ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీ-వలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు- అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు- పెడుతూ.. నవ్వులు పూయించారు. మరో ఫొటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని చాలా ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో, ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## వంశీ రెండ్రోజుల కస్టడీ పూర్తి

విజయవాడ ప్రభుత్వాసు పత్రిలో వైద్య పరీక్షలు ముగిసిన తర్వాత తిరిగి విజయవాడ సబ్ జైలుకు తరలించనున్నారు. అయితే గత రాత్రి కంకిపాడు పీఎస్‌లో వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన పోలీ సులు కంకిపాడు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న వంశీ సతీమణి పంకజశ్రీ కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి పేర్ని నాని సైతం ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో వంశీకి చికిత్స అందించారు.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో కంకిపాడు పోలీస్ కస్టడీ లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. వంశీ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. మెరుగైన వైద్యం కోసం వంశీని ఎయిమ్స్ కి తరలించాలని పేర్ని నాని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, కంకిపాడు ఆస్పత్రి నుంచి పీఎస్‌కు తరలించి.. ఇక, రెండు రోజుల కస్టడీ ముగియడంతో.. విజయవాడ ఆస్పత్రికి తరలించారు పోలీసులు.

## ఘాట్‌రోడ్డులో ఘోర ప్రమాదం

పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు బద్వేల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. బెంగళూరు నుంచి కారులో బద్వేల్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## విజయవాడ చంద్రబాబు కాలనీలో విషాదం
### -విద్యుత్ షాక్‌తో ముగ్గురు దుర్మరణం

**విజయవాడ, మే 24 :** విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. చంద్రబాబు కాలనీలోని ఓ భవనంలో కరెంట్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో దంపతులతోపాటు- ఇంటికొచ్చిన బంధువు కూడా ఉన్నారు. స్థానిక వివరాల మేరకు ... నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల 20 నిముషాలకు భార్య ముత్యాలమ్మకు కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనూ ప్రమాదానికి గురయ్యాడు. వీరిద్దరిని చూసిన వారి బంధువు వారిని కాపాడే ప్రయత్నం చేయగా అతడికి కరెటంట్ షాక్ కొట్టింది. దీంతో ముగ్గురు అక్కడిక్కడే మృతి చెందారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుల్లో ఒకరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.

---

### వికసిత్ భారత్ లక్ష్య సాధనలో
# మాది కీలక భూమిక

**మొదటి పేజీ తరువాయి....** అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు- చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు-రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రే-టె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు- చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా ఇ÷ఖఒరఉ కక్షూ యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

---

### ప్రణాళికాబద్ధంగా యువతకు
# ఉపాధి కల్పన చర్యలు

**మొదటి పేజీ తరువాయి...** అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, చిన్న ఉద్యోగం ఐనా ముందు జాయిన్ కావాలని, ప్రతి నిమిషం విలువైనదని, ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి, లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు.యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించ లేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు.పట్టణాలలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు.వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగా జాబ్ మేళా కార్యక్రమంలో 8 వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గ పరిసరాలలో ఉన్న నాగార్జున సాగర్ కాల్వ, వైరా చెరువు, ఇతర చెరువులకు సమృద్ధిగా నీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద ప్రత్యేకంగా రాజీవ్ కేనాల్ ను 100 కోట్ల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు.వైరా చెరువు కాల్వల పునరుద్ధరణ కోసం 44 కోట్లు మంజూరు చేశామని అన్నారు.చిన్న నీటి బొట్టు వదలకుండా రైతుల పొలాలకు సాగునీరు మళ్లించేలా చర్యలు చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. రైతులకు దాదాపు 21 వేల కోట్లతో 2 లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేశామని, రైతు భరోసా క్రింద 18 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టామని అన్నారు. పంట భీమా అమలు చర్యలు తీసుకుంటున్నామని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ అమలు చేస్తున్నామని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సాగునీరు సౌకర్యం కల్పించేందుకు 12 వేల 600 కోట్లతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించామని, ఈ పథకం క్రింద 2 లక్షల 10 వేల ఎకరాల భూములలో బోర్లు, సోలార్ మోటార్, డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఈ సంవత్సరమే 5 లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 మంజూరు చేస్తామని, రాబోయే ఐదు సంవత్సరాల పాటు డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించనున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ చేస్తున్నదని తెలిపారు.నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేశామని అన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహణ చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాబ్ మేళా కు దాదాపు 8 వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుందని, దాదాపు 5 వేల మందికి 80 కంపెనీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అన్నారు.యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళా లో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎం కు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ఎంపికయిన యువతకు వివిధ కంపెనీల ఆఫర్ లెటర్ లను డిప్యూటీ సీఎం అందజేశారు.ఈ మెగా ఉద్యోగ మేళాలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ శాలోమ్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

# అప్పుడు "ఈడీ" అపవిత్రం... ఇప్పుడు పవిత్రమా?

**మొదటి పేజీ తరువాయి....**ప్రశ్నార్థకంగా మారడం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నాయకులు మాపై విమర్శలు చేస్తున్నారన్నారు.

**ఆ కనీస అవగాహన లేదా..?**

జాతీయ పార్టీలో నిర్ణయాలన్నీ అధినాయకత్వమే తీసుకుంటుందనే కనీస అవగాహన పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రంతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందనే విషయం, అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలు పట్టకుండా కేంద్రంతో తరచూ తగువు పెట్టుకున్న మీకెలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం కోసం ఒక ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను కలవడంలో తప్పేముందని, ఈ విషయంలో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన తరచూ ఢిల్లీకి వెళ్లడం వల్లే సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్ వరకు నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్, కాజీపేట్ లో కోచ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ నిమ్జ్ విషయంలో కదలికొచ్చిందనే విషయాన్ని మరువొద్దన్నారు.

**మీ అప్పులకు వడ్డీ కడుతుందెవరూ...?**

మీరు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ... గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న మాపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణ మాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలు మీ కంటికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.

**మీకు నచ్చకపోతే తొలగించాలా...?**

ఓవైపు సంక్షేమం... మరోవైపు అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. ఆయన నచ్చాల్సింది తెలంగాణ ప్రజలకు... మీకు, మీ కేడర్ కు కాదన్నారు. మీరు నచ్చకే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశమిచ్చారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఇప్పటికీ మీరే అధికారంలో ఉన్నట్లుగా ప్రవర్తించడం మీకే మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

---

### మా పార్టీలో
# అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది

**మొదటి పేజీ తరువాయి....** ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్ అని,దెయ్యం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. హైకమాండ్‌కు డబ్బులిస్తూ రేవంత్ పదవి కాపాడుకుంటున్నారని, ఇడి ఛార్జ్‌షీట్‌లో పేరున్న రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. నాడు ఓటుకు నోటు స్కామ్.. ఇది సీటుకు రూటు- స్కామ్ అని కెటిఆర్ ఎద్దేవా చేశారు. నైతికత ఉంటే ముఖ్యమంత్రి స్వచ్ఛందం గా తప్పుకోవాలని, ఆయన తప్పుకోకుంటే అధిష్టానం తొలగించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాటల మనిషి కాదని, మూటల మనిషి అని చురకలంటించారు. రేవంత్ దిల్లీ వెళ్లి చీకట్లో బిజెపి నేతల కాళ్లు పట్టుకుంటున్నారని, అమిత్ షాను రాత్రి కలిసిన రేవంత్ బయటికొచ్చిగట్టిగా మాట్లాడారని మండిపడ్డారు. నిందలు, దందాలు, చందాలు ఇదే రేవంత్ పని అని విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్ పై నిందలు, కాంట్రాక్టర్లతో దందాలు, దిల్లీకి చందాలు అని కెటిఆర్ దుయ్యబట్టారు. బిజెపి ఎంపిల భూదందాలకు సిఎం వత్తాసు పలుకుతున్నారని, బిజెపి నేతలు రాష్ట్ర కాంగ్రెస్ నేతలను ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. అందుకే నేషనల్ హెరాల్డ్ కేసుపై నేతలు మాట్లాడట్లేదని అన్నారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని అంశాలపై కేంద్రం చర్య తీసుకోవాలని కెటిఆర్ కోరారు. కేంద్రం స్పందన కోసం నెలరోజులు ఎదురు చూస్తామని, నెల తర్వాత పార్టీలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తాం అని కెటిఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు పట్టిన శని కాంగ్రెస్.. దయ్యం రేవంత్ రెడ్డి.. ఈ దయ్యాన్ని, శనిని ఎలా వదిలించాలనేది మా టార్గెట్‌అన్నారు.

# అప్పుడు "ఈడీ" అపవిత్రం... ఇప్పుడు పవిత్రమా...?

**పదేళ్లు దెయ్యంలా తెలంగాణనుపట్టి పీడించారు**

**రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు...**

**ఆ చేదు జ్ఞాపకాలను ప్రజలు ఇప్పుడిప్పుడే మరిచిపోతున్నారు**

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే మాపై దుష్ప్రచారం**

**బీజేపీతో చేసుకున్న చీకటి ఒప్పందంతోనే కాంగ్రెస్ పై విమర్శలు**

**తీరు మార్చుకోవాలంటూ బీఆర్ఎస్ నేతలకు మంత్రి శ్రీధర్ బాబు హితవు**



అధికారంలో ఉన్నపుడు అపవిత్రంగా కనిపించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడీ)... ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు పవిత్రంగా కనిపిస్తుందా..??? అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇప్పుడు పొగుడుతున్న దర్యాప్తు సంస్థే గతంలో కవితపై కేసు నమోదు చేసిన సంగతిని మర్చిపోయారా..? అంటూ ఎద్దేవా చేశారు. ఆధారాల్లేకుండా అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని సమర్థిస్తున్నారా... లేదా..? అని చెప్పాలని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 60 ఏళ్ల కలను సాకారం చేస్తూ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే... పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను దెయ్యంలా పట్టి పీడించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా%ొ% ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ %ొ% నియంతృత్వ పాలనతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆ పార్టీ నాయకులకు కాంగ్రెస్ ను విమర్శించే హక్కు లేదన్నారు. ఆ చేదు జ్ఞాపకాలను తెలంగాణ ప్రజలిప్పుడిప్పుడే మరిచిపోతున్నారన్నారన్నారు.

ఆ చీకటి ఒప్పందమేంటి...?

"ఈడీ"ని పావుగా చేసుకొని కేడర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కాంగ్రెస్ అగ్ర నాయకులపై బీజేపీ పెడుతున్న అక్రమ కేసులను బీఆర్ఎస్ నాయకులు సమర్థించడం వెనుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మార్గ నిర్దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. ఇలాంటి తరుణంలో ఆధారాల్లేకుండా%ొ% రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా... ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ బీజేపీ పెడుతున్న అక్రమ కేసులపై స్పందించాల్సిన అవసరం రాహుల్ గాంధీకి లేదన్నారు. ఆయన గురించి మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ ఎస్ నాయకులకు లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారడం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నాయకులు మాపై విమర్శలు చేస్తున్నారన్నారు.

ఆ కనీస అవగాహన లేదా..?

జాతీయ పార్టీలో నిర్ణయాలన్నీ అధినాయకత్వమే తీసుకుంటుందనే కనీస అవగాహన పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రంతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందనే విషయం, అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలు పట్టకుండా కేంద్రంతో తరచూ తగువు పెట్టుకున్న మీకెలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రం కోసం ఒక ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను కలవడంలో తప్పేముందని, ఈ విషయంలో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన తరచూ ఢిల్లీకి వెళ్లడం వల్లే సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్ వరకు నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్, కాజీపేట్ లో కోచ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ నిమ్జ్ విషయంలో కదలికొచ్చిందనే విషయాన్ని మరువొద్దన్నారు.

మీ అప్పులకు వడ్డీ కడుతుందేవరూ...?

మీరు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ... గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న మాపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణ మాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలు మీ కంటికి కనిపించడం లేదా%ొ%? అని ప్రశ్నించారు.

మీకు నచ్చకపోతే తొలగించాలా...?

ఓవైపు సంక్షేమం... మరోవైపు అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. ఆయన నచ్చాల్సింది తెలంగాణ ప్రజలకు... మీకు, మీ కేడర్ కు కాదన్నారు. మీరు నచ్చకే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశమిచ్చారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఇప్పటికీ మీరే అధికారంలో ఉన్నట్లుగా ప్రవర్తించడం మీకే మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదు

న్యూఢిల్లీ : ఉగ్రవాదులు పేట్రేగిపోతుంటే భారత్ మౌనంగా ఉండదనే సందేశం ప్రపంచానికి ఇస్తాం అని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ తెలిపారు. ఇది మా బాధ్యత. వాస్తవానికి దూరంగా ఎలాంటి ప్రకటనలు చేయం అని ప్రకటించారు. ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రపంచదేశాలకు బయల్దేరింది. ఈసందర్భంగా దేశం తరఫున గళం విప్పేందుకు వెళ్తున్నామంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. దీన్ని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. నేను గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్, అమెరికాకు వెళ్లే అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహిస్తున్నానని అన్నారు. దేశం తరఫున గళం విప్పేందుకు వెళ్తున్నాం. ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకి తప్ప ద్వేషం, ఉగ్రవాదానికి చోటు- లేదని భారత్ విశ్వసిస్తోంది. ఇది ప్రపంచానికి తెలియచేడమే మా లక్ష్యం. జై హింద్' అని శశిథరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' రూపంలో ఉగ్రస్థావరాలపై ఉక్కుపాదం మోపాయి. పీఓకే, పాక్‌లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయి. తర్వాత పాక్ రెచ్చగొట్టే చర్యలను మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయి. ఈనేపథ్యంలోనే కేంద్రం ఈ దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. అందులోభాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-న్న విషయం తెలిసిందే. మొత్తం ఏడు బృందాలను ఏర్పాటు-చేయగా.. వాటిలో మూడు బృందాలు ఇప్పటికే పలు దేశాలకు వెళ్లాయి. మిగిలిన నాలుగు బృందాలు విదేశాలకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈక్రమంలో విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆ నాలుగు బృందాలతో సమావేశమయ్యారు. అందులో శశిథరూర్ బృందంతో పాటు- భాజపా సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్, ఎన్సీపీ(ఎస్పీ) నేత సుప్రియా సూలే, భాజపా నేత బై జయంత్ పాండా నేతృత్వం వహిస్తున్న బృందాలు ఉన్నాయి. ఆయా బృందాల సభ్యులకు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పరిణామాల గురించి మిస్రీ వివరించారు.

# కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

కాళేశ్వరం : సరస్వతి పుష్కరాలకు గడవువు దగ్గర పడడంతో పుణ్యస్నానాల కోసం జనం పోటెత్తారు. దీంతో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని మద్దుపల్లి- కాళేశ్వరం మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కాళేశ్వరానికి సమీపంలో 8 కి.మీ మేర వాహనాలు స్తంభించాయి. 4గంటలుగా ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాగునీరు సౌకర్యం లేక అవస్థలు పడ్డారు. ట్రాఫిక్‌లో స్తంభించడంతో కొంతమంది ప్రయాణికులు కాలినడకన పుష్కర ఘాట్లకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ట్రాఫక్‌ను కంట్రోల్ చేసారు. ఇరువైపులా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. దీంతో మెల్లగా వాహనాలు ముందుకు సాగాయి. శని వారం కావడంతో భక్తుల రాక పెరిగింది. ఆదివారం కూడా ఇలాగే ఉంటుందని అంటున్నారు.

# యాదాద్రిలో భక్తుల రద్దీ

**దర్శనాలకు గంటల సమయం**

యాదగిరిగుట్ట : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శనివారం కావడంతో భారీగా తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు నిండిపోయాయి. కొండ కింద ఆధ్యాత్మిక వాడలోని రహదారులు, పార్కింగ్ ప్రాంతం, వ్రత మండపం, పుష్కరిణి ప్రాంగణం, మండపాలు కిక్కిరిశాయి. రద్దీ అధికంగా ఉండటంతో కొండపైకి వాహనాలను వెసులుబాటును బట్టి అనుమతిస్తున్నారు. వేసవి సెలవులు కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ధర్మ దర్శనానికి 3గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2గంటల సమయం పట్టింది. వివిధ ఆర్జిత పూజల్లో పాల్గొని, స్వామివారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కింద ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీసులు ట్రాఫజక్ క్రమబద్ధీకరణ చేశారు.

# ఉగ్రకదలికలపై దృష్టిసారించిన ఎన్ఐఏ

**సిరాజ్ చుట్టూ దర్యాప్తును ముమ్మరం**

హైదరాబాద్ : ఉగ్రకదలికలపై తీవ్ర దృష్టిసారించిన జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ, హైదరాబాద్‌లో కీలకంగా మకాం వేసిన సిరాజ్ అనే వ్యక్తి చుట్టూ దర్యాప్తును ముమ్మరం చేసింది. గత ఏడు సంవత్సరాలుగా గ్రూప్స్ పరీక్షల శిక్షణ పేరుతో హైదరాబాద్‌లో తిష్ట వేసిన సిరాజ్, పక్కా వ్యూహంతో కార్యకలాపాలను సాగించినట్లు అధికారులు గుర్తించారు. సిరాజ్‌తో కలిసి ఉన్న సమీర్ అనే వ్యక్తి - హైదరాబాద్, విజయనగరం, ఢిల్లీ, బెంగళూరు, ముంబైలో రెక్కీ చేసినట్లు- తెలిసింది. గత సంవత్సరం నవంబరు 22న ముంబయి అంధేరిలో జరిగిన ఓ మత కార్యక్రమానికి సిరాజ్, సమీర్ హాజరైనట్లు- విచారణలో వెల్లడైంది. అందులో అధాన్ ఖురేషి, దిల్వాన్, మొహిసిన్ షేక్, జసీర్ అలియాస్ అమన్, ఫహాద్, అమిర్ అన్సారీ వంటి వ్యక్తులెందరికీ సంబంధించిన సంబంధాలు కూడా వెలుగుచూశాయి. ఒమన్, సౌదీ దేశాల నుంచి సిరాజ్, సమీర్లకు ఆర్థిక సాయం అందినట్లు గుర్తించిన అధికారులు, ఆ ఛానెళ్లపై ప్రత్యేక దృష్టి సారించారు. అలాగే యూపీకి చెందిన బాదర్ అనే వ్యక్తి, ఫర్హాన్ మోయినుద్దీన్ అనే వరంగల్ యువకునితో సిరాజ్ సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. బాదర్‌తో సిగ్నల్ యాప్ ద్వారా కాంటాక్ట్‌లో ఉండటం, ఫర్హాన్ కోసం ప్రత్యేకంగా నాలుగు బృందాల గాలింపు చర్యలు కొనసాగించడం ప్రస్తుతం దర్యాప్తులో కీలకాంశంగా మారింది.

# ఏడాది కావస్తున్న సిఎంను కలవరా?

**గత ప్రభుత్వం ఛీత్కారాలను అప్పడే మరిచారా**

**సినీ పరిశ్రమ తీరుపై డిప్యూటి సిఎం పవన్ ప్రశ్నలు**

అమరావతి : తెలుగు చిత్ర పరిశ్రమపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యాలయం సంచలన ప్రకటన విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా.. తెలుగు సినిమా సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలిశారా అని పవన్ పేషీ ప్రశ్నించింది. గత ప్రభుత్వం సినిమా రంగంవారిని, అగ్ర నటులను ఛీత్కరించిన తీరును గుర్తు చేసింది. ఇకపై ప్రభుత్వంతో వ్యక్తిగత చర్చలు ఉండవని, సినిమా సంఘాల ప్రతినిధులే రావాలని స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వ్యక్తులను కాదు.. సినిమా రంగం అభివృద్ధినే చూస్తుంది. ఏపీలో తెలుగు సినిమా రంగానికి పరిశ్రమ హోదా కల్పించి, అభివృద్ధి చేయాలని.. ఈ రంగంలో ఉన్నవారి గౌరవమర్యాదలకు భంగం వాటిల్లకుండా చూస్తుంటే.. తెలుగు సినీ రంగంలో ఉన్నవారికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పట్ల కనీస మర్యాద, కృతజ్ఞత కనిపించడం లేదు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం ఏర్పా-టై ఏడాది కావస్తున్నా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తెలుగు సినిమా సంఘాలు కనీసం ఒకసారి కూడా మర్యాదపూర్వకంగా కలవలేదు. కేవలం తమ చిత్రాల విడుదల సందర్భంలో ప్రభుత్వం ముందుకు రావడం మినహా, చిత్ర రంగం అభివృద్ధి కోసం సంఘటితంగా రాలేదు. అందరూ కలసి రావాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించినా సానుకూలంగా స్పందించలేదు. తెలుగు సినిమా రంగంలోని అగ్ర నటు-లను, సాంకేతిక నిపుణులను గత ప్రభుత్వం ఛీత్కరించి.. ఇక్కట్ల పాలు చేసిందో తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి, నిర్మాతల మండలి, మూవీ ఆరిస్ట్స్ అసోసియేషన్ లాంటి సంఘాలు మరిచి పోయినట్లున్నాయి. రూ.కోట్ల రూపాయల పెట్టుబడులతో రూపొందే చిత్రాలకు అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు-, సృజనాత్మకత ముడిపడిన ఈ వ్యాపారంలో ఉన్నవారి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లకూడదు. గత ప్రభుత్వం వ్యక్తులను చూసి పనులు చేసేది. కక్ష సాధింపులకు దిగేది. తమకు నచ్చనివారి సినిమాల విడుదల సమయంలో తహసీల్దార్లను థియేటర్ల దగ్గర నియమించి ఎన్ని ఇబ్బందులుపెట్టిందో నిర్మాతలు మరచిపోతే ఎలా? ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పిన విధంగానే కూటమి ప్రభుత్వం వ్యక్తులను చూడలేదు. అక్కినేని నాగార్జున కుటుంబానికి చెందినవారి చిత్రం విడుదలైనప్పుడు సైతం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సహించింది. వ్యవస్థ బాగుండాలి, దానిపై ఆధారపడ్డవారు ఇబ్బందిపడకూడదు అనేదే కూటమి ప్రభుత్వ విధానం. తెలుగు సినిమా రంగంవారు తమ సినిమా విడుదల సమయంలో వ్యక్తిగతంగా వచ్చి అర్జీలు ఇచ్చి, టిక్కెట్ ధర పెంచమని కోరడం ఎందుకు.. అందరూ కలసి వచ్చి ప్రభుత్వంతో స్పష్టంగా చర్చించమని పవన్ కల్యాణ్ గారు సూచించారు. దిల్ రాజు, అల్లు అరవింద్, డి.సురేశ్ బాబు, వై.సుప్రియ, చినబాబు, సి.అశ్వనీదత్, నవీన్ ఎర్నేని తదితర నిర్మాతలు కలిసినప్పుడు అందరూ సంఘటితంగా ఉంటే పరిశ్రమగా అభివృద్ధి చేయవచ్చు అని కూడా చెప్పారు. అయినా ఎవరికి వారు వ్యక్తిగతంగా వచ్చి తమ సినిమాలకు టికెట్ ధరలు పెంచమని సినిమాటోగ్రఫీ శాఖకి అర్జీలు ఇస్తూ వచ్చారు. సినిమా రంగానికి పరిశ్రమ హోదా ఇచ్చేందుకు ఆలోచనలు చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. తెలుగు సినిమాకి చెందిన కొందరు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌ను కూడా తగిన విధంగానే స్వీకరించాలని నిర్ణయించుకున్నారని పేర్కొంది.



# నేడు ఎన్‌డిఏ సిఎంలతో ప్రధాని భేటీ

**భేటీకి హాజరు కానున్న డిప్యూటి సిఎంలు**

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఎన్డీయే ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల కీలక సమావేశం ఆదివారంనాడు న్యూఢిల్లీలో జరుగనుంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశం అశోకా హోటల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగనుంది. జాతీయ భద్రత, కౌంటర్ టెర్రరిజం, భారత బలగాలు ఇటీవల చేపట్టిన మిలటరీ యాక్షన్, అనంతర క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈ సమావేశంలో పాల్గొనున్నారు. ఇండియా ఇటీవల విజయవంతంగా కౌంటర్ టెర్రర్ ఆపరేషన్ నిర్వహించడంపై కీలకంగా ఈ సమావేశం జరుగనుందని అధికార వర్గాల సమాచారం. ఆపరేషన్ సిందూర్, మిలటరీ దాడుల అనంతరం భారతదేశం తీసుకున్న విస్తృత భద్రతా వ్యూహంపై నాయకులు సమావేశంలో చర్చిస్తారని చెబుతున్నారు. జాతీయ భద్రత, -టె-ర్రరిజంపై ప్రభుత్వ వైఖరిపై ఈ సమావేశం విస్పష్టమైన సందేశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఆయా అంశాలపై ఎన్డీయే భాగస్వాముల మధ్య పరస్పర సహకారంపై కూడా చర్చిస్తారు. కాగా, ఇప్పటికే అఖిలపక్ష ఎంపీల బృందం విదేశాల్లో పర్యటిస్తూ, ఆపరేషన్ సింధూర్‌తో ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ఎండగడుతోంది. భారతదేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతకు కట్టు-బడి ఉన్నామనే బలమైన సంకేతాలిస్తోంది. ఇదే సమయంలో దేశీయంగా కూడా జాతీయ భద్రతపై భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే సమావేశం ఏర్పాటు చేసి, ఐక్యగళం వినిపించేందుకు సిద్ధమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపి నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాల్గొంటారు.

# కుటుంబ సమస్యలతో తప్పకున్న మిల్లా మాగీ

**మిస్ వరల్డ్ సంస్థ చైర్‌పర్సన్ జూలియా మోర్లే వివరణ**

హైదరాబాద్ ఇండియాలో హైదరాబాద్ వేదికగా జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీల నుండి మిస్ ఇంగ్లాండ్ 2025 – మిల్లా మాగీ వైదొలగిన విషయాలపై మిస్ వరల్డ్ సంస్థ స్పందించింది. ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై మిస్ వరల్డ్ సంస్థ ఛైర్‌పర్సన్, జూలియా మోర్లే శనివారం స్పందించారు. ఆ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ, మిస్ ఇంగ్లాండ్ మాగీ ఆరోపణలను ఖండించారు. ఈ నెల ప్రారంభంలో, మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ తన తల్లి, కుటంబ సభ్యుల ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితి కారణంగా ఈ పోటీల నుంచి విరమించుకోవాలని సంస్థను కోరినట్లు- ఆమె తెలిపారు. మిల్లా పరిస్థితిని అర్థం చేసుకొని జూలియా మోర్లే వెంటనే స్పందించి, ఆమె కుటు-ంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రథమ ప్రాధాన్యతగా పరిగణించారు. తక్షణమే ఆమెను ఇంగ్లాండ్‌కు తిరిగి పంపే ఏర్పాట్లు- చేసినట్లు ఆమె పేర్కొన్నారు. మిస్ మిల్లా మిస్ వరల్డ్ పోటీల నుండి వైదొలిగిన తర్వాత, మిస్ ఇంగ్లాండ్ 1వ రన్నరప్ అయిన మిస్ షార్లెట్ గ్రాంట్ ఆమె ఇంగ్లాండ్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ముందు కొచ్చారని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. మిస్ షార్లెట్ బుధవారం ఇండియా కు చేరుకున్నారని, మిస్ వరల్డ్ సోదరభావంతో ఆమెను పోటీ-లలో పాల్గొనటకు అనుమతించడం జరిగిందని ఈ పోటీలలో ఆమె పాల్గొంటు-న్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఇటీవల బ్రిటిష్ మీడియాలో ప్రచారంలో ఉన్న కథనాలపై, కొన్ని ÷ఖౌ మీడియా సంస్థలు మిల్లా మాగీ పోటీలలో ఎదుర్కొన్న అనుభవాలపై తప్పుడు, అపవాద కరమైన కథనాలను ప్రచురించినట్లు- సంస్థకు తెలియడంతో ఆ ఆరోపణలను ఖండిస్తూ, ఆ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని జూలియా మోర్లే ఆ ప్రకటనలో తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ సమయంలో మిస్ మిల్లా మాగీ స్వయంగా వ్యక్తపరిచిన భావాలు, ఎడిట్ చేయని వీడియో క్లిప్ లను మిస్ వరల్డ్ సంస్థ విడుదల చేసింది. అందులో ఆమె ఆనందాన్ని, కృతజ్ఞతను, ఈ అనుభవాన్ని మెచ్చుకుంటూ మాట్లాడిన దృశ్యాలు కూడా ఉన్నాయి. తాజాగా ప్రచురితమైన తప్పుడు కథనాలు నిరాధారమైనవని, ఆ ఆరోపణలను ఖండిస్తూ జూలియా మోర్లే ఆ ప్రకటనలో వివరించారు.

# నిర్వాహకులపై మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి అసంతృప్తి

**నిర్వాహకులు వేశ్యలాగా చూశారంటూ ఇంటర్వ్యూ**




హైదరాబాద్ : అందాల పోటీల నిర్వాహకులపై అసంతృప్తితో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి ఈ పోటీల నుంచి తప్పుకున్నట్లు- తెలిసింది. ఆమె హైదరాబాద్‌ను వీడి ఇంగ్లండ్‌కు వెళ్లిపోయినట్లు- సమాచారం. వ్యక్తిగత కారణాలతోనే పోటీల నుంచి తప్పుకున్నట్లు నిర్వాహకులకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, పోటీ-ల నుంచి తప్పుకున్న తర్వాత 'ది సన్' న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ పోటీ నిర్వాహకులపై తీవ్ర ఆరోపణలు చేసినట్లు తెలిసింది. పోటీ నిర్వాహకులు తనను ఓ వేశ్యగా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాదు తనతో కొందరు అగౌరవంగా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. వినోదం కోసం మమ్మల్ని వీధుల్లో తిప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని చెప్పుకొచ్చింది. అందుకే మనస్తాపంతో పోటీల నుంచి తప్పుకున్నట్లు తన గోడును వెల్లబోసుకుంది. సమాజంలో మార్పు తీసుకురావడానికి, యువతలో స్ఫూర్తి నింపేందుకు నేను అక్కడికి వెళ్లాను. అయితే, అక్కడ పరిస్థితులు వేరు. కొందరిని సంతృప్తి పరిచేందుకు కోతుల్లా ప్రదర్శన ఇచ్చేందుకు మేం అక్కడున్నాం. అలాంటి పరిస్థితుల్లో ఉండాల్సి వస్తుందని నేను కలలో కూడా ఊహించుకోలేదు. చాలా అగౌరవంగా అనిపించింది. మనల్ని అక్కడ ఎంత తక్కువగా చూస్తున్నారో అర్థమైంది' అని ది సన్‌తో మిల్లా తన ఆవేదనను చెప్పుకుంది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు ఈనెల 31న హైటెక్స్‌లో గ్రాండ్ ఫినాలే పోటీ ఉండనున్నది. ఇప్పటికే జరిగిన పోటీల్లో ఖండాల వారీగా 24 మంది విజేతలను ఎంపిక చేశారు. అందులో ఇండియా నుంచి నందిని గుప్తా ఉన్న విషయం తెలిసిందే. ఫైనల్ రౌండ్‌లో ప్రపంచ సుందరి ఎవరో తేలనున్నది.

# వర్షాలకు కొట్టుకు పోయిన తాత్కాలిక వంతెన

**వంతనపై వెళుతున్న ఆటో బోల్తా**

కొమురం భీం: రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ధాన్యం తడిసి రైతులు బాధపడు తున్నారు. ఇంకొన్ని ప్రాంతాల్లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నయా. తాజాగా కొమురం భీమ్ ఆసిఫాబాబ్ జిల్లాలో వరద కారణంగా తాత్కాలికంగా నిర్మించిన వంతెన కొట్టుకుపోయింది. దీంతో వంతెన నుంచి వెళ్తున్న ఆటో ప్రవాహంలో కొట్టుకుపోయింది. అందులో ముగ్గురు ప్రయాణికులు కొంతదూరం కొట్టుకుపోయి.. అతి కష్టం మీద బయటకు వచ్చి ప్రాణాలు రక్షించుకున్నారు. అనంతరం కొట్టు-కుపోయిన ఆటోను జెసిబి సాయంతో వెలికితీశార. తరాలు గడిచినా.. గుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం లేదని.. ఇప్పటికైనా నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సంపాదకీయం

# దుబారా పథకాలను సమీక్షించాలి!

ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది. కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ  గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్దిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు. దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు  డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు. రూపాయికి కొత కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.

# చిత్తవుతున్న ధాన్యం రైతులు



## దిక్కులేక దళారులను ఆశ్రయిస్తున్న రైతన్న

ఆదిలాబాద్ : ఎన్నిచర్యలు తీసుకున్నా,అధికారులు పర్యవేక్షిస్తున్నా రైతుకు దళారుల బెడద తప్పడం లేదు. గత్యంతరం లేని రైతులు మధ్య దళారులకే విక్రయిస్తున్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఏటా సమస్యలు ఎదుర్కొంటున్నా వారిని పట్టించుకోవడం లేదు. అకాల వర్షాలతో పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని ఓ వైపు ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట కొనుగోళ్లు లేక కలవరపడుతున్నాడు. నిబంధనల పేరిట ప్రభుత్వరంగ సంస్థలు ఇబ్బంది పెడుతుంటే.. దళారులు ధర తగ్గించి పంట కొనుగోలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో జిల్లాల్లో దళారులది ఆడిందే ఆటగా మారింది. మొదట్లో పంట బాగానే ఉన్నా అకాల వర్షాల వల్ల పంట కొంత దెబ్బతింది. కొనుగోలులో అవకతవకలు జరుగకుండా ఉండాలనే ఆలోచనతో రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను కూడా జారీ చేశారు. మధ్య దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకోకుండా ఉండాలనే ఆలోచనతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయినా తేమశాతం పేరుతో తరుగు తీస్తున్నారు.  అయితే అధికారులు నిబంధనలు పెట్టడంతో ఇప్పుడు పల్లెల్లోకి దళారులు వచ్చి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో కూడా కొందరు తూకంలో మోసానికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పల్లెల్లో ఇలా ఏ గ్రామానికి వెళ్లినా మధ్య దళారులు ఇలా రైతుల ఇంటికి వెళ్లి తక్కువ ధరకే నేరుగాకొనుగోలు చేస్తున్నారు. ఇదంతా జరుగుతున్నా వ్యవసాయాధికారులుగానీ, మార్కెటింగ్ అధికారులుగానీ పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

# పెరిగిన ధాన్యం దిగుబడులు

## మద్దతు ధరలకు కొనుగోళ్లు

భద్రాద్రి కొత్తగూడెం : గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి కూడా ఎక్కువగా పెరిగిందని అధికారులు అంటున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు.  రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొను గోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అందుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు. రెండు లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని నిర్ణ యించారు. ఇంకా కొన్ని ప్రాంతాల నుంచి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. ప్రాజెక్టుల కింద వరి కోతలు జరగనందున చాలా ధాన్యం పొలాల్లోనే ఉండిపోయింది.

# విమానాల్లో విండో షేడ్స్‌ను తెరువొద్దు..

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కమర్షియల్ ఫ్లైట్స్‌కు కీలక సూచన చేసింది. రక్షణ శాఖ వైమానిక స్థావరాల్లో విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విండో షేడ్స్ (కిటికీలను కవర్ చేసే వస్త్రాలును మూసివేయాలని ఆదేశించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కమర్షియల్ ఫ్లైట్స్‌కు కీలక సూచన చేసింది. రక్షణ శాఖ వైమానిక స్థావరాల్లో విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విండో షేడ్స్ (కిటికీలను కవర్ చేసే వస్త్రాలును మూసివేయాలని ఆదేశించింది. మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ సూచన తప్పక పాటించాలని పేర్కొంది. విమానం టేకాఫ్ అయిన తర్వాత 10 వేల అడుగుల ఎత్తుకు వెళ్లేవరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత ఈ కొత్త నిబంధన వర్తిస్తుందని పేర్కొంది. ఎమర్జెన్సీ విండోస్ దగ్గర మాత్రం ఈ నిబంధన నుంచి మినహాయింపు ఉందని తెలిపింది. ఇటీవల భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు నరమేథానికి పాల్పడ్డారు. ఏకంగా 26 మంది పర్యాటకులను కాల్చిచంపారు. ఆ ఉగ్రదాడికి ప్రతిగా భారత బలగాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో సర్జికల్ స్ట్రైక్స్ చేసి గట్టి బదులిచ్చాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటంతో భారత్ తిప్పికొట్టింది. దాంతో దడిసిన పాకిస్థాన్ రాజీకి వచ్చింది. ఫలితంగా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. దాంతో ఘర్షణ వాతావరణం సద్దుమణిగింది. అయితే రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డీజీసీఏ తాజా సూచనలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అదేవిధంగా సైనిక స్థావరాల వద్ద ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి కూడా ప్రయాణికులను అప్రమత్తం చేయాలని డీజీసీఏ సూచించింది. వాటిని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన చర్యల గురించి వెల్లడించాలని విమానయాన సంస్థల నిర్వాహకులకు స్పష్టంచేసింది. ఆపరేషనల్ సేఫ్టీతోపాటు ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణపరమైన సమాచారాన్ని షేర్ చేయకుండా నిరోధించేందుకే ఈ చర్యలని తన ప్రకటనలో పేర్కొంది. లేహ్, శ్రీనగర్, జమ్ము, పఠాన్‌కోట్, ఆదంపుర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నాల్, జోధ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలీ, మహారాజ్‌పుర్, గోరఖ్‌పూర్, భుజ్, లోహెగావ్, డాబోలిమ్ (గోవా), వైజాగ్‌లోని విమానాశ్రయాలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాల్సి ఉంది.



## పంట మార్పిడితోనే మెరుగైన ఫలితాలు


విజయనగరం : రైతులు పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూసారాన్ని కాపాడు కోవడంతో పాటు, పంటల దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయాధికారులు తెలిపారు. ఏటా ఒకే పంట వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదని తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.  రైతులు పంట మార్పిడే కాకుండా కనీసం రకాలను మార్చడం లేదన్నారు. చెరకులో నూతన రకాలు ఉన్నాయని వాటిని సాగు చేసుకోవాలని చెప్పారు.  బిందు సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులకు 90 శాతం రాయితీ ఇస్తున్నారని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మైనర్ అత్యాచారం కేసులో కర్నాటక మఠపూజారి అరెస్టు

బెల్గావి: కర్నాటక లోని బెల్గావి జిల్లాకు చెందిన ఓ మఠాధిపతిని పోలీసులు అరెస్టు చేశారు. 17 ఏళ్ల అమ్మాయిని అత్యాచారం చేసినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. పోక్సో చట్టం కింద పోలీసులు కేసు బుక్ చేశారు. బగల్‌కోట్ మహిళా పోలీసు స్టేషన్ పరిధిలో కేసు నమోదు అయ్యింది. ఆ మఠాధిపతిని ముదలాగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. బెల్గావి జిల్లాలోని రాయబాగ్ తాలూకాలో ఉన్న ఓ గ్రామంలో మఠం ఉన్నది. ఆ మఠానికి ముఖ్య పూజారిగా ఆయన ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. పలు మార్లు ఆ అమ్మాయిని అత్యాచారం చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆ విషయాన్ని బయటకు చెబితే.. చంపేస్తానని బెదిరించాడు. మే 13వ తేదీన బాధిత బాలికను రాయచూర్‌కు తీసుకెళ్లాడు. అక్కడ రెండు రోజులు హెూటల్‌లో ఉన్నాడు. ఆ తర్వాత ఆ అమ్మాయిని బగల్‌కోట్‌కు తీసుకెళ్లి మరో రెండు రోజులు ఉన్నాడు. ఇంటి వద్ద దించేందుకు అమ్మాయిని తీసుకెళ్తున్నట్లు చెప్పిన ఆ పూజారి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మే 17వ తేదీన బాధిత మైనర్ అమ్మాయిని మహాలింగపుర బసు స్టాప్ వద్ద వదిలివెళ్లాడు. తనకు జరిగిన అన్యాయం గురించి ఆ అమ్మాయి పేరెంట్స్‌కు చెప్పింది. దాంతో బగల్‌కోట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ అమ్మాయి పేరెంట్స్ తరుచూ మఠాన్ని విజిట్ చేసేవాళ్లు. పూజారిపై ఉన్న గౌరవంతో కూతుర్ని అక్కడ వదలివెళ్లేవాళ్లు కూడా. కానీ దీన్ని అదునుగా తీసుకున్న ఆ పూజారి అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది.

# కర్తవ్య బోధన !

తిరుమల : భగవద్గీత పారాయణం ప్రతి ఒక్కరికీ నిత్యకృత్యం కావాలి. శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి కర్తవ్య నిర్వహణ ఎట్లా చేయాలో తెలియక తపన చెందే హృదయానికి ఉపశమనంగా అనుగ్రహించినటువంటి మహోపదేశం  భగవద్గీత. అర్జునుడికే కాదు, కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి సందిగ్దతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది, ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది. ఏ పని ఎట్లా చేయాలి, ఎంత వరకు చేయాలి అనే సంశయం కలిగిన వ్యక్తికి ఒక శ్రేయ సాధనంగా భగవద్గీత ఉపయోగపడుతుంది. నాకు కర్తవ్యం ఏమిటో తెలియట్లేదు కానీ, 'ఏ శ్రేయస్యం నిశ్చితం భూహితన్మే' నేను శ్రేయస్సుని కోరుకుంటున్నాను, నాకేది శ్రేయస్సో అది చెప్పు అని అర్జునుడు అడిగినది. శ్రేయస్సుని పొందాలి అనుకున్నవాడికే ఏమైనా చెప్పడం అవసరం, ఆ శ్రేయస్సు కోరే వ్యక్తి ఏ స్తాయిలో ఉన్నా అందరికి అందేలా శ్రీకృష్ణ భగవానుడు అందించిన ఉపదేశమే భగవద్గీత.  అది వ్యక్తి గతంగా చిన్న స్థాయిలో కావచ్చు, యువ స్థాయిలో కావచ్చు, ఒక గృహస్తుగా జీవించే వ్యక్తి స్థాయిలో కావచ్చు, లేక వ్యాపారమో, వాణిజ్యమో, ఔద్యోగికమో ఏదో రకమైన శ్రేయస్సుని పొందాలి, అది అత్మోజ్జీవ నకరమై ఉండాలి అనే వ్యక్తికి భగవంతుడు చేసిన అతి శక్తి వంతమైన ఉపదేశమే శ్రీమద్భగవద్గీత.మనకూ సంశయాలు తీరుతాయి, చేయాల్సిన కర్తవ్యం గుర్తితాం. చేసే తెలివి కలుగుతుంది. జీవితాన్ని సుఖమయం చేసుకుంటాం. ఉపద్రవాలు వస్తూనే ఉంటాయి, అవి ఉపశమించాలి, అపన్నులైన వ్యక్తులను ఆదుకొనే హృదయ సౌకుమార్యం ఏర్పడాలి. మనం చెదరకుండా ఉండేందుకు మనో ధైర్యం ఏర్పడాలి. ఇవన్నీ కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం.



ఆధ్యాత్మికం

## రక్తంలో కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచే యోగాసనాలు..

## క్రమంతప్పకుండా చేస్తే గుండె జబ్బులు పరార్

నేటికాలంలో చాలామంది మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడుతున్నారు. దీనికి గతితప్పిన జీవనశైలి, తప్పుడు ఆహారం ప్రధాన కారణం. కొలెస్ట్రాల్‌ను మొదటి నుండి నియంత్రించకపోతే, గుండెపోటు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ప్రధానంగా రెండు రకాలు. మంచి కొలెస్ట్రాల్, చెడు కొలెస్ట్రాల్. మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగ్గడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయి పెరగడం వల్ల సిరలు - ధమనులలో రక్త ప్రసరణను దెబ్బతీస్తుంది. పలితంగా రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది. ఫలితంగా గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయి మరీ పెరిగితే వైద్యుల సలహాతో మందులు వాడాల్సి ఉంటుంది. కానీ తినడం ద్వారా మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో యోగా కూడా కీలక పాత్ర పోషిస్తుంది. యోగా వంటి వ్యాయామాలు అజీర్ణం, మధుమేహం, ఎముకల సమస్యల నుంచి కాపాడుకోవచ్చు. ధనురాసనం, భుజంగాసనం, పశ్చిమోత్తాసనం వంటి కొన్ని యోగాసనాలు రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రత్యేక పాత్ర పోషిస్తాయి. భుజంగాసనం.. వెనుకభాగంలో పడుకుని, అరచేతులతో కడుపు నుంచి పైభాగాన్ని ఎత్తాలి. శరీరం భుజంగ ఆకారంలో ఉన్నందున దీనిని భుజంగాసనం అంటారు. ఈ ఆసనాన్ని క్రమం తప్పకుండా చేయడం వల్ల కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థను కూడా చక్కగా ఉంచుకోవచ్చు. ఈ విధంగా రక్తంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు. పశ్చిమోత్తాసనం.. కాళ్లను ముందుకి చాచి కూర్చోవాలి. పై నుండి చేతులను నిటారుగా ఉంచి, నెమ్మదిగా ముందుకు తీసుకొచ్చి కాలి బొటనవేళ్లను పట్టుకోవాలి. తర్వాత మోకాళ్లపై తలను ఉంచి, శరీరం పై భాగాన్ని ముందుకు వంచాలి. మోకాలు వంగకూడదు. ఇది పశ్చిమోత్తాసనం. క్రమం తప్పకుండా చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. తద్వారా మెరుగైన గుండె ఆరోగ్యానికి దారితీస్తుంది. అయితే అధిక రక్తపోటు ఉన్న రోగులు దీన్ని చేయడానికి ముందు వైద్యుడిని సంప్రదించాలి. ధనురాసనం.. వెనుకవైపు పడుకుని నడుము నుంచి శరీర ముందు భాగాన్ని పైకెత్తి, కాళ్ళను వెనుకకు మడిచి వాటిని పైకి లేపి, రెండు చేతులను వెనుకకు తీసుకుని, కాలి వేళ్లను పట్టుకోవాలి. ఇది సరిగ్గా చేస్తే.. భంగిమ విల్లులా ఉంటుంది. అందుకే దీనికి ధనురాసనం అని పేరు. క్రమం తప్పకుండా చేయడం వల్ల ఛాతీ విస్తరిస్తుంది. కండరాల ఒత్తిడి తగ్గుతుంది. ఊపిరితిత్తులకు ప్రయోజనం చేకూరుతుంది. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

## డయాబెటిక్ పేషెంట్లకు ఈ బియ్యం వరం.

## శాస్త్రవేత్తల సలహా ఏంటంటే..



సంప్రదాయ విత్తనాలకు భిన్నంగా అధిక దిగుబడుల్చిన వంగడం సాంబ మసూరి.. దక్షిణ భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాల్లో రైతులు ఈ రకం వరినే సాగు చేస్తారు. దీని అన్నం తినడానికి రుచిగా ఉంటుంది. అదే సమయంలో పంట తక్కువ రోజుల్లో పండడం వల్ల రైతుకు పెద్దగా ఖర్చు ఉండదు. నేడు ఈ ఈ రకం వరి వంగడాన్ని ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, తెలంగాణ వంటి వివిధ రాష్ట్రాల్లో 1.5 లక్షల హెక్టార్లకు పైగా సాగు చేస్తున్నారు. నిర్వహించిన జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హితేంద్ర పటేల్ సాంబా మన్సూరి బియ్యం గురించి వివరించారు. సాంబా మసూరి బియ్యం బాక్టీరియా ముడత వ్యాధికి నిరోధకతను కలిగి ఉంటుంది. చాలా తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. ఇది డయాబెటిక్ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది కార్బోహైడ్రేట్-రిచ్ ఫుడ్ లేదా డ్రింక్‌ని తినడం లేదా తాగిన తర్వాత రక్తంలో ఎంత గ్లూకోజ్ పెరుగుతుందనే దాని ఆధారంగా ర్యాంక్ చేసే స్కేల్ అని గమనించాలి. తక్కువ ఉన్న బియ్యం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచిదని చెబుతున్నారు.. తక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వల్ల రక్తప్రవాహంలోకి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలై మధుమేహం దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది మంచి దిగుబడి మరియు చక్కటి ధాన్యం రకాన్ని కూడా చూపింది, దాని మార్కెట్ సామర్థ్యాన్ని మరియు రైతులకు లాభాన్ని పెంచుతుంది. ఇది బాక్టీరియా ముడతకు కూడా నిరోధకతను కలిగి ఉంటుంది.

## పోషకాల దానిమ్మ.. లాభాలతోపాటు నష్టాలు కూడా ఉన్నాయండోయ్..

**ఈ సమస్యలున్న వారు తినకూడదంట..**



పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్‌గా పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే.. పండ్లలో పోషకాలతోపాటు.. వ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి.. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు.. చాలా రుచిగా.. తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగపడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండులో విటమిన్ సి, బి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితే.. దానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. దానిమ్మ తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలు ఏంటో తెలుసుకోండి.. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్‌తో బాధపడేవారికి మేలు చేస్తుంది. ప్రోస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి దానిమ్మ రసం తీసుకోవాలి. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీని విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకశక్తిని బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మ రసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల నొప్పులు, నొప్పి.. ఇతర రకాల ఆర్థరైటిస్‌లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ రసం గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తాగొచ్చు.. దానిమ్మ ఇన్సులిన్, రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా దానిమ్మ రసం తాగకూడదు. చర్మానికి దానిమ్మ రసాన్ని రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణవ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.

# ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం..

- ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా విద్యను బోధించాలి
- జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్



**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి మే 24, (హైదరాబాద్ న్యూస్):** పాఠశాల విద్యాశాఖ(డి.యస్.సి) మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(యస్ సి.ఈ.అర్. టి) తెలంగాణ, హైదరాబాద్ వారు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన(ఎఫ్ యల్ యన్) పై కోర్స్ డైరెక్టర్ మరియు మహదేవపూర్ మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు ఆధ్వర్యములో ప్రాథమిక మరియు ప్రాథమికొన్నత పాఠశాలలో బోధిస్తున్న ప్రధానోధ్యాయులకు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు మహదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశములో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ ఈ ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను పిల్లలకు వ్యయా ప్రయాసాలకోర్చి ఐనా నేర్పించి, మంచి ఫలితాలు తీసుకొచ్చినట్లైతే ప్రభుత్వ పాఠశాలల పైనా గానీ, ప్రభుత్వ ఉపాధ్యాయుల పైనా గానీ మంచి నమ్మకం ఏర్పడి, ప్రభుత్వ పాఠశాలలు పది కాలాల పాటు నిలుస్తాయని తెలియజేశారు. అలాగే వారితో పాటు అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.... ఐదు రోజులు శిక్షణ కార్యక్రమములో నేర్చుకున్న బోధన పరమైన మెళుకువలను గనుక మన పాఠశాలలో ఖచ్చితంగా ఉపయోగించినట్లయితే విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపడి, ఫలవంతమైన అభ్యాసన ఫలితాలు వెలువడుతాయని తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి యొక్క ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగ పరుచుకున్నారని, వృత్తి, బోధనపరమైన నైపుణ్యాలను మెరుగు పరుచుకొని పిల్లల విధ్యాభివృద్ధికి పాటుపడతారని ఉపాధ్యాయులను ఉద్దేశించి మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు కోరడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల రిసోర్స్ పర్సన్స్ గా బాధ్యతలు నిర్వర్తించిన నవీన, స్పందన, మనోజ్, సాంబయ్య, అర్జున్, సదయ్య, కుమార స్వామి, రాంబాబు లకు జిల్లా విద్యాధికారి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమములో సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతి, కల్యాణి, శంకర్, శ్రీను, రాజు కుమార్, సునీత, కోటేష్, మొండయ్య, ఎర్రయ్య, పద్మ, శ్యామ్, స్రవంతి, రమేష్ , రాము తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# సరస్వతీ పుష్కరాల్లో వర్షంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే





**జయశంకర్ భూపాలపల్లి, ప్రతినిధి మే 24, (హైదరాబాద్ న్యూస్):** శుక్రవారం రాత్రి కాళేశ్వరంలో కురిసిన భారీ వర్షానికి పార్కింగ్ స్థలాలు, హెూల్డింగ్ పాయింట్లు బురదమయం కావడంతో రాత్రికి రాత్రే రంగంలోకి దిగిన కలెక్టర్, రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సమన్వయంతో యుద్ధ ప్రాతిపతికన చర్యలు చేపట్టి కొన్ని ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలు, హెూల్డింగ్ ప్రదేశాలను సిద్ధం చేశారు. శనివారం వేలాది వాహనాల్లో లక్షలాదిగా భక్తులు తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో రంగంలోకి దిగిన ఎస్పీ కిరణ్ ఖరే కాలినడకన, ఏఎస్పీలు చేతన్ నితిన్, రాహుల్ రెడ్డి, సిఐ రామచందర్ రావుతో కలిసి కాళేశ్వరం నుంచి అన్నారం వరకు ట్రాఫిక్ జామ్ మార్గాన్ని వర్షంలో తడుస్తూ, సిబ్బందికి వాకి టాకీ ద్వారా ఎప్పటికప్పుడు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు లక్షలాదిగా తరలివస్తుండడంతో పాటు పుష్కర స్నానానికి మరో రెండు రోజులే మిగిలి ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలిస్తున్నారని, భక్తుల భద్రతా, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, పోలీసు యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పుష్కరాల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా సురక్షిత ప్రయాణాలు చర్యలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు,

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు






జయశంకర్ భూపాలపల్లి, మే 24, హైదరాబాద్ న్యూస్ త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని, 30 వార్డుల్లో కాంగ్రెస్ నేతలు గెలుపొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొత్తం 30 వార్డుల ముఖ్య నేతలతో ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలన్నారు. ఘనంగా టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు.. ఈరోజు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజితో కలిసి కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాటు పడుతున్న గొప్ప నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ నాణ్యమైన విద్య అదే మా ప్రభుత్వ లక్ష్యం

◆ టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ "ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు







**రామగిరి మే 24:-** అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీలో టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఎడ్యుకేషన్ ఎక్స్ పో - 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, దాన్ని తిరిగి గాడిలో పెట్టి అందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి అప్పుడూ... ఇప్పుడూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు. మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 1991 - 1992 లోనే అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓ వైపు సర్కార్ బడులను బలోపేతం చేస్తూనే... మరోవైపు ప్రైవేట్ విద్యా సంస్థల ఏర్పాటును ప్రోత్సహించిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా సర్కార్ బడులను తీర్చి దిద్దేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ యువత ప్రతిభే మనకు పెద్ద ఆస్తి అని, అందుకే ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు మన దగ్గర పెట్టుబడులు పెట్టేందుకుముందుకొస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏటా 2.5 లక్షల మంది గ్రాడ్యుయేట్ పట్టా తీసుకుంటున్నారని, కానీ... వారిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ప్రైవేట్ విద్యా సంస్థలు కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దాలని, అందుకోసం "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"తో భాగస్వామ్యం కావాలని వారిని కోరారు. ఉన్నత విద్యపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీవీ 9 యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి సదస్సులను గ్రామీణ ప్రాంతాల్లోనూ నిర్వహించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలాకృష్ణా రెడ్డి, పలు ప్రైవేట్ విద్యా సంస్థలు, టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కుల రాజకీయాలు మానుకోవాలి

◆ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయొద్దు ◆ ఇష్టం లేకుంటే వేరే పార్టీకి వెళ్ళి పోవాలి, ఆరోపణలు చేయడం సరికాదు
◆ ఉద్దేశ పూర్వకంగానే మంత్రి శ్రీధర్ బాబుపై అక్కసు ◆ శ్రీధర్ బాబు లేకుంటే ఈరోజు మీకు ఈ స్థానం ఉండేదా?
◆ కుల రాజకీయాలు చేస్తే సహించేది లేదు ◆ ప్రజా సంఘాల జెసి చైర్మన్ గజ్జెల కాంతం



**పెద్దపల్లి ప్రతినిధి :** కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబం కుల రాజకీయాలు మానుకోవాలని ప్రజా సంఘాల జెఏసి చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జెల కాంతం అన్నారు. పెద్దపల్లి ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సరస్వతి పుష్కరాల ప్రారంభానికి సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఫోటో లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేయించడం తగదన్నారు. మచ్చలేని నాయకుడిగా నీతి నిజాయితీతో పనిచేస్తున్న ఐటీ శాఖ మంత్రి లేకుంటే వివేక్ కు కాంగ్రెస్ లో స్థానం ఉండేదా అని నిలదీశారు. కాకా వెంకటస్వామి కాంగ్రెస్ కోసమే పనిచేశారని ఆయనకు పార్టీ అనేక పదవులు కట్టబెట్టిందన్నారు. కేంద్రమంత్రిని చేసి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. వివేక్ పార్టీ కండువాలు మార్చడంలో దిట్ట అని, ఇటీవల మంథనికి చెందిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధును ఎప్పుడు ఎక్కడ కలిసావో తమకు తెలుసన్నారు. కాంగ్రెస్ ఎంపీ కోసం బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. శ్రీధర్ బాబును ఎదుర్కొనే దమ్ము లేక పుట్ట మధు వివేక్ కుటుంబాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో మధు జోక్యం అవసరం లేదని, వివేక్ తో ములాఖాత్ అయి శ్రీధర్ బాబుపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే వివేక్ ఢిల్లీలో బీజేపీ నాయకులను కలిసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీపై ఇష్టం లేకుంటే తనకు నచ్చిన పార్టీలోకి వెళ్లాలని, కండువాలు మార్చడం వివేక్ కు అలవాటేనని అన్నారు. కాంగ్రెస్ దయాధాక్షిణ్యాలతో దేశంలో గొప్ప సంపన్నునిగా ఎదిగి ఆపార్టీకి నష్టం చేయాలని కుట్రలు చెస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ధనబలంతో కృత్రిమ ఆందోళనలు చేయించడం వివేక్ అలవాటన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందాల్సిన ఫలాలను పొందడానికి ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు వివేక్ అనేక కుట్రలు పన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి మెప్పుకోసం మంత్రి శ్రీధర్ బాబును బద్నాం చేయాలనుకుంటున్నావని నిలదీశారు. ప్రోటోకాల్ గురించి పూర్తిగా తెలుసా అని అడిగారు. ప్రోటోకాల్ సమస్య ఉంటే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పిర్యాదు చేసుకోవాలని సూచించారు. తాము తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేశామని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. వేల కోట్ల అధిపతి కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్ ఎందుకు అని, వివేక్ కుటుంబంలో పిల్లలకు దళితులలో వివాహ బంధుత్వాలు ఉన్నాయా అని నిలదీశారు. ఎస్సీల పేరు చెప్పుకునే అర్హత కూడా వివేక్ కుటుంబానికి లేదన్నారు. 30 ఏళ్ళ యువకునికి ఎంపీ టికెట్ ఇప్పించి తన భుజస్కంధాలపై వంశీ కృష్ణ గెలుపు భారాన్ని మోసిన మంచి మనిషి మంత్రి శ్రీధర్ బాబును ఎలా విమర్శిస్తారని మండిపడ్డారు. సమస్యలుంటే అధిష్టానం వద్ద చర్చించుకోవాలే తప్ప వెనకనుండి పార్లమెంటు పరిదిలో టికెట్ పై గెలిచిన పార్టీకి, గెలిపించిన వారికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయడాన్ని తప్పుబట్టారు. ఇకనైనా పార్టీ కోసం పని చేయాలని, లేదంటే పార్టీ నుండి బయటకు వెళ్లాలని సలహా ఇచ్చారు. అనంతరం టిపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్యాల తిరుపతి, మంథని సత్యం, కర్ణ కృష్ణ, తోకల మల్లేష్, ఇరుగురాల మహేందర్, బూడిద శంకర్, అక్కపాక సంపత్, చాట్ల అమరజ్యోతి, పులిపాక శ్రీనివాస్, రొడ్డ రాజేశ్వర్ రావు, అక్కపాక సదయ్య, జాని, క్యాదాసి ప్రభాకర్, సుద్దాల లక్ష్మన్, గజ్జల ఆనంద రావు, నీరుకుల్ల అనిల్, భీమారపు సతీష్, తప్పట్ల అంజమ్మ, మైసని మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేద్దాం

◆ మండల విద్యాధికారి పోతు ప్రభాకర్





**ధర్మారం, మే 24:** పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతం కోసం ఐదు రోజుల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ అన్నారు. ధర్మారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముగింపు సమావేశం లో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయ బృందం గుణాత్మక విద్యను అందిస్తుందని, ప్రభుత్వం అన్నిరకాల వసతులను సమకూర్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల్లో నూతన బోధనపద్ధతులను ఎప్పటికప్పుడు నవీకరించటం కోసం ఈ ఐదు రోజుల వృత్యంతర శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. మండలంలోని ఉపాధ్యాయులు అందరూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి బలోపేతం చేయాల్సిందిగా కోరారు. ఐదు రోజుల శిక్షణ విజయవంతం చేయడానికి కృషి చేసిన రిసోర్స్ పర్సన్ లను ఈ సందర్భంగా మండల విద్యాధికారి సన్మానించారు. అలాగే శిక్షణలో చురుకుగా పాల్గొన్న ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంతోషం మల్లారెడ్డి, నూతి మల్లన్న, రాములు, నున్సావత్ మోతిలాల్ నాయక్, రిసోర్స్ పర్సన్లు జాడి శ్రీనివాస్, గంకిడి వెంకటరమణ రెడ్డి, గుర్రాల గంగారెడ్డి, అడిసెర్ల సతీష్, సిరిపురం సునిల్, ఈగం సంతోష్, బి. జలపతి, హైమవతి క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు ఎదుల్ల ప్రేమ్ సాగర్, బట్టు కుమారస్వామి, కవిత, శ్రీలత,మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది సురేష్, సునీత, రాజు మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథనిలో శిక్షణ

- మే 26న 125 మంది ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల నిజ నిరూపణ పత్రాల తనిఖీ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపెల్లి జిల్లాలో మొదటి విడత కింద 125 మంది ప్రైవేటు లైసెన్స్ సర్వేయర్లకు జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో శిక్షణ అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.భూ భారతి చట్టం అమలులో భాగంగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన పెద్దపల్లి జిల్లాలో మొత్తం 224 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని ఉన్నారని, మొదటి విడతగా 125 మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడానికి జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు మే 26 సోమవారం నాడు ఉదయం 10 గంటలకు తమ యొక్క నిజ నిరూపణ పత్రాలను తనిఖీ చేయుటకు జేఎన్టీయూ ఇంజనీరింగ్ మంథని కళాశాలకు చేరుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# సింగరేణి కార్పొరేట్ అధికారికి ఆత్మీయ సన్మానం



**యైటింక్లయిన్ కాలని. :** ఉద్యోగ విరమణ పొందుతున్న కార్పొరేట్ కార్యాలయంలో జీఎం టి.సూర్యనారాయణ ను శనివారం రామగుండం రెండవ డివిజన్ అధికారులు ఆత్మీయ సన్మానంతో వీడ్కోలు తెలిపారు. సాయంత్రం డివిజన్ కార్యాలయంలో, డివిజన్ యాజమాన్యం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, కార్పొరేట్ కార్యాలయంలో జీఎంగా బాధ్యతలు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందుతున్న సూర్యనారాయణను శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి ఆత్మీయంగా సన్మానించారు. అనంతరం జీఎంవెంకటయ్య మాట్లాడుతూ..సింగరేణిలోవివిధ హోదాలలో పని చేస్తూ..అందరి మన్ననలను పొంది, సంస్థకు సేవలు అందించి పదవి విరమణ పొందడం గొప్ప విషయమన్నారు. ఇక పదవి విరమణ తర్వాత ఆయన శేషజీవితం అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఇక ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో డివిజన్ ఇంజినీర్ నరసింహారావ్, అధికారుల సంఘం ప్రతినిధి పి.నరేష్, డీజీఎం సివిల్ ధనుంజయ, డీజీఎం ఐఈ మురళీకృష్ణ, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ జనార్ధన్, సిమ్ టార్స్ ఇంచార్జ్ విజయ్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఫారెస్ట్ అధికారి నవిన్, డివైపిఎం వంశీధర్, ఐటి ప్రోగ్రామర్ అశ్వనీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్





**రామగిరి మే 24:-** మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని మరియు మాత శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గారి ఆదేశాల మేరకు జిల్లా సూపరింటెంట్ డాక్టర్ శ్రీధర్ సందర్శించి డాక్టర్స్ మరియు స్టాప్ అటెండెన్స్ రిజిస్టర్ నీ తనిఖీ చేశారు. విధులకు హాజరు కాని డాక్టర్ల కు మెమోలు జారీ చేయడం జరిగింది.అదే విధంగా ఆసుపత్రికి వచ్చే రోగులకు పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదగా ప్రవర్తించి వారి యొక్క సమస్యను తెలుసుకుని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. త్వరలోనే బయోమెట్రిక్ అటెండెన్స్ను అందుబాటులోకి తీసుకువసు _న్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు గర్భిణీలకు తక్షణమే వైద్య సేవ అందించాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అంబులెన్సు 102 వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

# నాటు సారా స్వాధీనం..

**జమ్మికుంట మే 24 :** జమ్మికుంట మండల పరిధిలోని గంద్రపల్లి గ్రామంలో పోలీసులు తనకి నిర్వహించగా గుంటి అమ్మక అను ఆమె అక్రమంగా తన ఇంట్లో గుడుంబా అమ్ముతూ ఉండగా పట్టుకొని 120 సారా ప్యాకెట్లను వాటి మొత్తం మూడు లీటర్లు వాటిని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గుడుంబా, గంజాయి లాంటివి తరలించిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మంత్రి శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**- జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బాలయ్య**




**రామగిరి మే 24 :** తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఆయన సతీమణి శైలజ రామయ్యర్ లపై చౌకబారు ఆరోపణ చేస్తే సహించేది లేదని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల బానయ్య అన్నారు శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు పై మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆరోపణలు సరికావని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతోనే గడ్డం వంశీ పెద్దపల్లి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచాడనే విషయాన్ని మరచిపోవద్దన్నారు. ప్రతిపక్ష పార్టీ వారు కేవలం రాజకీయంగా లబ్ధి పొందేందుకే వంశీకృష్ణ ను పట్టించుకోవడంలేదని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆర్ల నాగరాజు మాట్లాడుతూ కాళేశ్వరం లో పుష్కరాలు నిర్వహణ దేవాదాయ శాఖ ద్వారా జరుగుతుందని దీనికి మంత్రిగా కొండా సురేఖ ఉన్నారని అది కూడా తెలవకుండా ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు దేవాదాయ శాఖ ప్రోటోకాల్ గురించి సంబంధం ఎలా ఉంటుందన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడిన తీరుపై తీవ్రంగా ఖండించారు. గురువారం కాళేశ్వరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు చూస్తే చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. రాజకీయంగా వ్యక్తిగతంగా విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవాలి కానీ, ఐఏఎస్ దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం సరస్వతి పుష్కరాల కొరకు అధిక నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటే లక్షలాధి మంది భక్తులు వచ్చి పుష్కర స్నానాన్ని ఆచరిస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జాతీయ మాల మహానాడు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆర్ల జ్ఞాని, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధారపు నితీష్, మాల మహానాడు నాయకులు జంజర్ల రాజు, బడితల గట్టయ్య, నారమల్ల నరేష్, ఎడ్ల కిష్టయ్య, నూకల కమల్, జంజర్ల శైలేందర్, చంద్రు విజయ్, జంజర్ల రాకేష్, ఆర్ల నిఖిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**






**ధర్మపురి, మే 24, :** ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధాన్యం కొనుగోలులో నెలల తరబడి జప్యం చేస్తున్నారని వరి పంట కోసి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయట్లేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అగ్రహం వ్యక్తం చేశారు. ధర్మపురి మండలం జైన, దొంతాపూర్ మగ్గిడి గ్రామాల్లో ఆకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్పా ఎక్కడ సమర్థ వంతంగా జరగడం లేదని కొప్పుల విమర్శించారు. ఉరుములు, ఈదురు గాలులుతో కూడిన వర్షం కురవడంతో ధాన్యం తడిసి ముద్దైయి మొలక వచ్చి రైతులు తీవ్ర నష్టం ఇబ్బందులకు గురవుతున్నారని కొప్పుల ఆవేదన వ్యక్తంచేశారు. మరోవైపు నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు నిల్వలు అలాగే ఉన్నాయని, లారీల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇంకా వర్షాలు కురుస్తే అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని రాష్ట్ర ప్రభుత్వంను ఆయన ప్రశ్నించారు. కాంటా వేసేమటప్పుడే ఆరు కిలోలు కట్ చేస్తున్నారని, ఇప్పుడు ధాన్యం తడిసిన తరువాత మళ్ళీ మిల్లర్ ఓరల్ గా మళ్ళీ క్వింటాలు పై మళ్ళీ కట్ చేస్తున్నారని రైతు లు ఆవేదన చెందుతున్నారన్నారు. కెసిఆర్ ప్రభుత్వం లో తడిసిన ధాన్యాన్ని కొని రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెబుతున్నారు కానీ చేతల్లో కనిపించడం లేదన్నారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై డియం, డిసిఓ అధికారులతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జైన దొంతాపూర్, మగ్గిడి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ఫోన్లో మాట్లాడారు. జైన గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇంకా 2600 బస్తాల ధాన్యం తూకం వేసి ఉందని వాటిని త్వరితగతిన లారీలను ఏర్పటు చేసి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి బస్తాలను రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

- ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు కంపెనీల సహకారంతో ఉద్యోగాల కల్పన
- సింగరేణి సహకారంతో మరిన్ని జాబ్ మేళాలు
- దొరికిన అవకాశాన్ని అందుకొని పై అవకాశాల కోసం ప్రయత్నించాలి
- వైరాలో జాబ్ మేళా ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు
- జాబ్ మేళాకు విశేష స్పందన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్
- సింగరేణి ప్రాంతాల్లోని 14 నియోజకవర్గాల్లో జాబ్ మేళాల నిర్వహణకు సంసిద్ధం సీఎండీ ఎన్. బలరామ్

**గోదావరిఖని ప్రతినిధి :** తెలంగాణ యువత తమకు ఉద్యోగ ఉపాధి అవకాశం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని పోరాడి సాధించుకున్నారని, వారి కలలు నిజం చేస్తూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పించడమే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. వైరా పట్టణంలో సింగరేణి సహకారంతో శనివారం ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సభా కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అధ్యక్షత వహించగా సంస్థ చైర్మన్ ఎండి ఎన్.బలరామ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ పరంగా ఇప్పటికే 56 వేల ఉద్యోగాలు కల్పించామని, మరో 30 వేల ఉద్యోగాలను కల్పించబోతున్నామని, అలాగే రాజీవ్ యువ వికాసం పేరుతో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో జూన్ 2న నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని ప్రారంభించ బోతున్నామన్నారు. అదనంగా ప్రతి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సింగరేణి సహకారంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో యువతీ యువకులు తమకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తమ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నిర్వహించిన ఈ జాబ్ మేళా పూర్తి స్థాయిలో విజయవంతమైనది, ఇందుకు సహకరించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రికి సింగరేణి సంస్థకు ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సింగరేణి సంస్థ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తూ సహకరిస్తున్నారని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు స్వయంగా ఒడిశా రాష్ట్రానికి వచ్చి సింగరేణి సంస్థకు అక్కడ కేటాయించిన నైనీ బ్లాక్ ను ప్రారంభించడానికి ప్రత్యేక కృషి చేశారని, వారి వల్ల సింగరేణి సంస్థ ఒక జాతీయ సంస్థగా ఎదిగిందన్నారు. ఆయన ఆదేశం మేరకు సింగరేణి విస్తరించి ఉన్న 14 నియోజకవర్గాల్లో ఇటువంటి జాబ్ మేళాలు నిర్వహించడానికి సంస్థ పూర్తి సహకారం అందించబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు కూడా పాల్గొ%ా%న్నారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళా కార్యక్రమంలో వివిధ కంపెనీల వారు నిరుద్యోగ యువతీ యువకులను ఇంటర్వ్యూ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ముఖ్య అతిథులు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. వైరా పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం హైదరాబాద్ కు చెందిన సుమారు 100





కంపెనీల వారు ఇక్కడ జాబ్ మేళాలో పాల్గొన్నారు. రికార్డ్ స్థాయిలో సుమారు 5,800 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరు కావడం విశేషం. సింగరేణి సహకారంతో జాబ్ మేళాకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

# 28న ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయండి

**రామగిరి మే 24:-** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 28న చేపట్టిన సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, సీనియర్ ఉద్యమకారుడు ఎక్కేటి అనంతరెడ్డి తెలిపారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 28న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో నిర్వహించనున్న ఉద్యమకారుల సమావేశానికి మంథని నియోజకవర్గంలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమం చేసిన ఉద్యమకారులకు జిల్లా కేంద్రంలో 250 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని, రూ. 25 వేల రూపాయల పింఛన్ మంజూరు చేయాలని ఝూర?ండ్ రాష్ట్రంలో ఇస్తున్న విధంగా సంక్షేమ పథకాల్లో 20% రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఉచిత బస్సు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఉద్యమకారులందరూ ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యమకారులు దేవుళ్ళ విజయ్ కుమార్, జాడి జంపయ్య, గోగుల రాజిరెడ్డి, కాశిపేట సాంబయ్య, పల్లె రాజయ్య, రొడ్డ




లింగయ్య, కండెల సమ్మయ్య, గుండ్రెడ్డి మల్లారెడ్డి, మంథని విజయకుమార్, మిట్ట సత్యనారాయణ, పోరెడ్డి గోపాల్ రెడ్డిలు కోరారు.

# మడె వారి పెండ్లి, ముందస్తు పెండ్లి వేడుకల్లో పుట్ట దంపతులు...

- బూర్గుగూడెంలో బస చేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**రామగిరి, మే 24:** సాధారణంగా రాజకీయ నాయకులు ఓ వివాహ వేడుకల సమయంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వెళుతుంటారు...కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోంది. ఓ మాజీ సర్పంచ్ కుమారుడి వివాహ వేడుకల సందర్భంగా ఓ మాజీ ఎమ్మెల్యే ఆయన సతీమణి ఒక రోజు ముందు నుంచే వేడుకలకు హాజరయ్యారు. మంథని నియోజకవర్గంలోని రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పలిమెల మండలం బూర్గు గూడెంలో జరుగుతున్న వివాహ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజలు హాజరయ్యారు.దమ్మూరు మాజీ సర్పంచ్ మడె సుక్కమ్మ కుమారుడు భీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సత్యనారాయణ వివాహ ముందస్తు వివాహ వేడుకల్లో బాగంగా శుక్రవారం సాయంత్రం పుట్ట దంపతులు బూర్గుగూడెం వెళ్లారు. వివాహ వేడుకల సందర్భంగా జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాత్రి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక వివాహాల్లో వివాహం చేసుకున్న ఆలం మౌనిక రతన్ కుమార్ గార్ల నివాసంలో బస చేశారు. ఈ సందర్భంగా రతన్ కుమార్ దంపతులు సామూహిక వివాహాలో వివాహం చేసుకుని పిల్ల పాపలతో సంతోషంగా ఉన్నామని పుట్ట దంపతులకు తెలియజేశారు, మరుసటి రోజు శనివారం సత్యనారాయణ శివాని (హేమలత)వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నామమాత్రంగా వివాహ వేడుకలకు హాజరై వధూ వరులను ఆశీర్వదిస్తున్న ఈ రోజుల్లో వరుడు ఇంటిలో జరిగే వేడుకలకు ముందుగానే హాజరై వివాహ తంతును దగ్గరుండి జరిపించిన పుట్ట దంపతులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



# గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలి

**- గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి :** గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జూన్ 25న ఆదివారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు పెద్దపల్లి జిల్లాలో 90 మంది అభ్యర్థులు హాజరవుతారని, పెద్ద కాల్వల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో ప్రశ్నా పత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ అనుమతి లేదని అన్నారు.పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి కన్వీనర్ జేఎన్టీయూ కు పంపాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు గంట మోగాలని , పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఉన్న జిరాక్స్ షాపులను మూసివేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడికి భారీగా విరాళం అందజేత



**తొర్రూరు, :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తురు గ్రామంలో గల స్థానిక ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మగాని పద్మ- ఏల్లగౌడ్. దంపతులు 1లక్ష వేయ్యి 116ల రూపాయలను గుడికి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు తిరువూ 16పండుగలొ పాల్గొని పెద్దమ్మ తల్లి విగ్రహానికి పాలాభిషేకం,పుష్పాభిషేకం చేసి,పూలమాలవేసి టెంకాయ కొట్టడం జరిగింది. తదనంతరం గ్రామంలోని ముదిరాజ్ కులస్తులంత కలిసి ఆదంపతులకు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తులు సంయుక్తంగా పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేసిన ఉమ్మగాని పద్మ- ఎల్లగౌడ్ దంపతులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నామని పేర్కొంటూ ఆపుణ్య దంపతులకు మా కులదైవమైన పెద్దమ్మ తల్లి ఆశీస్సులు నిండుగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోతారంలో ఉచిత వైద్య శిబిరం



**ముత్తారం.మే.24.:** ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో శ్రీ విరాజ్ హాస్పిటల్ పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు రాజ్ కుమార్, చంద్రకుమార్ లు పాల్గొని సుమారు 100 మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ నేత్తేట్ల మహేందర్ మరియు గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**ముత్తారం.మే.24.:** ముత్తారం మండల కేంద్రంలోని వెంకట లక్ష్మీ గార్డెన్ లో శనివారం కేషన్ పల్లి గ్రామానికి చెందిన ప్రవళిక, శివ కుమార్ల వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నూనె కుమార్,మండల బిఆర్ఎస్ నాయకులు తాత బాలు, పప్పు స్వరూప-చంద్రమౌళి, గిరి వీరేందర్, రామగల్ల మధుకర్, అలువోజు రవీందర్, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

**◆ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్, రాఘవ పూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి :** పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శుక్రవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, రాఘవ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ డి.వేణు తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 13 వేల 500 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 3 వేల 500 క్వింటాళ్లు సైతం నాణ్యత ప్రమాణాలు రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సెంటర్ ఇంచార్జి కు సూచించారు. తడిసిన ధాన్యం ఆరబెట్టిన తర్వాత తేమ శాతం రాగానే తూకం వేసి కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన గన్ని బ్యాగులు టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రాఘవ పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అదనపు హమాలీలను ఏర్పాటు చేసి పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ 3 నుంచి 4 రోజులలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్క్యులర్ రద్దు చేయకుంటే ఆందోళన చేపడతాం

## - సింగరేణికి ఐఎన్టియూసీ హెచ్చరిక



**యైటింక్లయిన్ కాలని. :** ఇటీవలే సింగరేణి యాజమాన్యం నూతన బదిలీల విధానం సర్క్యులర్ ను వ్యతిరేకిస్తూ, శనివారం రామగుండం ఓసీపీ.1 ప్రాజెక్ట్ కార్మికులు ఐఎన్టియూసీ నాయకత్వంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రకటించారు. ఉదయం మొదటి షిఫ్ట్ లో ప్రాజెక్ట్ కు వచ్చిన నాయకులు కార్మికులను కలిసి, యాజమాన్యం జారీ చేసిన, నూతన బదిలీల రూపంలో చేపట్టిన అక్రమ బదిలీల సర్క్యులర్ గురించి వివరిస్తూ.. నల్ల బ్యాడ్జీలు దరింపచేశారు. అనంతరం యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.. లోపించిన రక్షణ చర్యలతో, అధిక పనిభారాన్ని సైతం ఖాతరు చేయకుండా, అన్ని విభాగాల కార్మికులు ఐక్యతగా రక్షణతో కూడిన పనులు చేస్తూ.. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తున్న కార్మికులను విడదీసేందుకు చేస్తున్న కుట్రల్లో భాగమే ఈ నూతన బదిలీల విధానమని ఆరోపించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు సమాచారం ఇవ్వకుండా, సంప్రదింపులు జరపకుండానే ఉత్తర్వులు జారీచేయడం, కార్మిక సంఘాలను కించపరిచే విధానాలకు యాజమాన్యం పూనుకుందని దుయ్యబట్టారు. యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలు ఒకవైపు కార్మిక సంఘాలను, మరోవైపు కార్మిక వర్గాన్ని అణిచివేసేందుకు చేస్తున్న కుట్రలలో భాగమే అవుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే జారీచేసిన నూతన బదిలీల విధానం ఉత్తర్వులు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐఎన్టియూసి కార్మిక వర్గం పక్షాన నిలిచి, పలు రూపాల్లో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి గునుగంటి వెంకటస్వామి, నాయకులు కొట్టే రామచంద్రరావు, సయ్యద్ సలీం, కొండల్ రావు, ఆకుల శ్రీనివాస్, మదనయ్య, గంధం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆశల్లో వెలుగులు నింపుతున్న మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్

**- పేదలకు అండగా అంబులెన్స్, ఉచిత భోజన సదుపాయం - విద్యా, వైద్య, పర్యావరణ పరిరక్షణలో తమదైన ముద్ర - మండలంలో విస్తృతంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సేవలు**





**తొర్రూరు,** తొర్రూరు మండలంలో గత దశాబ్ద కాలంగా దాతల సహకారంతో తమ మాతృత్వాన్ని చాటుకుంటూ పేదల ఆశల్లో వెలుగులు నింపుతున్న సంస్థ మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గత 10 సంవత్సరాలుగా నిరంతరం సేవా మార్గంలో అడుగులు వేస్తూ విద్యా, వైద్య, పర్యావరణ పరిరక్షణలో తమదైన ముద్ర వేసుకుంది. పేదలకు, నిరాశ్రయులకు తమదైన శైలిలో ఆర్థిక, నిత్యావసర సరుకుల సహకారం చేస్తున్నారు. దశాబ్ద కాలంగా పేదప్రజలకు వివిధ సేవలందిస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక ముద్ర ఆపిదించుకున్న సంస్థ ఈనెల 31న దశాబ్ది వేడుకల నిర్వహిస్తున్న సందర్భంగా ప్రత్యేక కథనం. 2015 సంవత్సరంలో తొర్రూరు మండలంలో సంస్థగా రూపొందిన మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ పట్టణ, మండల పరిధిలో ఉన్న దాతల సహకారంతో విద్యా, వైద్య, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ, ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోంది. మొదట కొద్ది మంది సభ్యులతో ప్రారంభమైన సంస్థ దాతలు, సేవా గుణం కలిగిన ప్రతీ ఒక్కరిని భాగస్వామ్యులను చేస్తూ ముందుకు వెల్తుంది. వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు ప్రజల మన్ననలను పొందుతున్నాయి.గత ఐదు సంవత్సరాలుగా ప్రతీ వార్షికోత్సవానికో నూతన కార్యక్రమంతో ప్రజలకు మరితగా సేవ..తొర్రూరు పట్టణ ప్రజలకు శుద్దిత త్రాగునీటిని అందించాలనే లక్ష్యంతో సంస్థ 6వ వార్షికోత్సవం సందర్భంగా దాతలు చకిలేల మణి రాజ్, డాక్టర్ సిహెచ్ స్వరూప్ కుమార్, భూసాని రాము, ముడుపు రవీందర్ రెడ్డి, తూర్పాటి రవి, అబ్బనపురి పూర్ణాచారి, మడుపు శ్రీకాంత్, ఎరుకల కరుణాకర్ రెడ్డి, కొత్త వెంకట్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, కాసోజు శ్రీనివాస్ చారి ల సహకారంతో తొర్రూరు పట్టణ కేంద్రంలోని భగత్ నగర్ లో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి కేవలం 5 రూపాయలకే 20 లీటర్ల శుద్ధిత త్రాగునీటిని అందిస్తున్నారు. కరోనా మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో ప్రజల అవసరార్థం దాతలు తూనం శ్రావణ్, కందాడి అశోక్ రెడ్డి, మొట్ల వెంకటరమణ రెడ్డి (ఏఎస్పీ), వేమిరెడ్డి రాఘవరెడ్డి (తహశీల్దార్)ల సహకారంతో సంస్థ 7వ వార్షికోత్సవం సందర్భంగా కేవలం ఫ్యూయల్ మేయింటెనెన్స్ అంబులెన్స్ సేవలు ప్రారంభించారు. సంస్థ 8వ వార్షికోత్సవం సందర్భంగా తొర్రూరు మండలంలోని గుర్తూరు గ్రామంలో ఫ్రీజర్ బాక్స్ సేవలు ప్రారంభించడం జరిగింది. సంస్థ 9వ వార్షికోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో యాచకులకు, వారాంతపు సంతకు వచ్చివెల్లే చిరు వ్యాపారులు, ఆకలితో ఇబ్బందులుద పడుతున్న వారికి ఉపయోగపడేలా ప్రతీ మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా సంస్థ కోశాధికారిగా విశేష సేవలు అందించిన ఎండి షరీఫ్ ఇటీవల కాలంలో మృతి చెందగా ఆయన జ్ఞాపకార్థంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం బోర్ వేయించడం, విద్యార్థులకు వార్షిక పరీక్షలకు ముందు రెండు నెలలు మిడ్ డే మీల్స్ అరేంజ్ చేయడం జరిగింది.

తొర్రూరులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు కృషి - సిరికొండ విక్రమ్ కుమార్, మదర్ వాలంటరీ



ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రోడ్డు ప్రమాదాల్లో రక్తస్రావం జరిగి మృతి చెందుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండటంతో.. ఎవరు రక్త అందక చనిపోవద్దనే ఉద్దేశంతో దాతలు మరింత ముందుకు వచ్చి సహకరిస్తే తొర్రూర్ పట్టణ కేంద్రంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడానికి తమ వంతుగా కృషి చేస్తాం.

# జైపూర్ ప్లాంట్ పై, ఎ.ఎల్.సి కు హెచ్ఎంఎస్ ఫిర్యాదు



**యైటింక్లయిన్ కాలనీ.:** ఐడి చట్టం 1947 రిజిస్ట్రీ ప్రకారం వర్క్స్ కమిటీ ఏర్పాటు చేసి, నెలవారీ సమావేశాలు నిర్వహించాలని కోరుతూ, సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (హెచ్.ఎం.ఎస్) అధ్యక్షులు రియాజ్ అహమ్మద్ శనివారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎ.ఎల్.సి (సెంట్రల్) కు లేఖ రాశారు. మంచిర్యాల జిల్లా లోని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్.టి.పి.పి) 2016 సంవత్సరం లో 1200 మెగావాట్ల సామర్థ్యంతో సింగరేణి యాజమాన్యం ప్రారంభించిందని, కాగా 01.05.2021 నుండి ఈ ప్లాంట్ పవర్ మేక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ నిర్వహిస్తుండగా, ప్లాంట్ లోనీ వివిధ విభాగాల్లో 2000 మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు కార్మికులు పనులు చేస్తున్నారని లేఖ లో తెలిపారు. అయితే (హెచ్ఎంఎస్) కు అనుబంధంగా ఉన్న తమ యూనియన్ సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, ప్లాంట్ లో ఉన్న ఏకైక రిజిస్టర్డ్ ట్రేడ్ యూనియన్ గా పేర్కొన్నారు. ఇదిలా ఉండవా నేటివరకు పారిశ్రామిక వివాదాల చట్టం 1947 లోని నిబంధనల ప్రకారం ఇక్కడ నేటి వరకు వర్క్స్ కమిటీ ఏర్పాటు కాలేదని, పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం కార్మికులకు, యాజమాన్యానికి మధ్య సామరస్యపూర్వక సంబంధాలు ప్రోత్సహించడానికి 100 లేదా అంతకంటే ఎక్కువమంది కార్మికులు పనిచేసే ప్రతి పారిశ్రామిక సంస్థలో వర్క్స్ కమిటీ ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి, పరిష్కరించడానికి క్రమం తప్పకుండా నెలవారి సమావేశాలు కూడా నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. అలాంటి కమిటీ లేకపోవడం వల్ల కార్మికులు తమ సమస్యలను సరియైన వేదికపై లేవనెత్తలేరని లేదా, పరిష్కరించలేరని వివరించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సింగరేణి అధికారులు, ప్లాంట్ యాజమాన్యం వర్క్స్ కమిటీని ఏర్పాటుచేసి, పారిశ్రామిక వివాదాల చట్టం 1947 ప్రకారం క్రమం తప్పకుండా నెలవారి సమావేశాలు నిర్వహించేలా సింగరేణికి, ప్లాంటు యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని, రియాజ్ ఆ వినతి పత్రంలో ఎ.ఎల్.సి నీ కోరారు.

# టీమ్‌ఇండియా కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

స్పోర్ట్స్

**వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ నియామకం**

**ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టు ప్రకటన**



భారత టెస్టు క్రికెట్ లో నూతన శకం షురూ అయ్యిందని చెప్పవచ్చు. సుదీర్ఘ ఫార్మాట్ లో రోహిత్ శర్మ, వారసుడిగా యువ ఆటగాడు శుభ్ మన్ గిల్ ను బీసీసీఐ శనివారం ఎంపిక్ చేసింది. అందరూ ముందుగానే ఊహించినట్లుగానే టెస్ట్ జట్టు కెప్టెన్సీ పగ్గాలను గిల్ చేతిలో పెట్టింది. ఈ మేరకు వచ్చే నెలలో ఇంగ్లండ్ పర్యటనకు టీమిండియా జట్టును బీసీసీఐ శనివారం ప్రకటించింది. సారథిగా శుభ్ మన్ గిల్, వైస్ కెప్టెన్ గా రిషబ్ పంత్ ను సెలక్ట్ చేసింది. మొత్తం 18 మంది ఆటగాళ్లతో జట్టును ప్రకటించింది బీసీసీఐ. జూన్ 20 నుంచి ఇంగ్లండ్ తో 5 టెస్టుల సిరీస్ జరగనున్న సంగతి తెలిసిందే. కాగా గిల్ టీం ఇండియాకు 37వ టెస్ట్ కెప్టెన్ కానున్నాడు. 25 ఏళ్ల గిల్ టీం ఇండియాకు 5వ అతి పిన్న వయస్కుడైన టెస్ట్ కెప్టెన్. ఇంగ్లాండ్ గడ్డపై బ్యాట్‌తోనే కాకుండా కెప్టెన్సీలోనూ బాగా రాణించడం ఇప్పుడు గిల్ ఎదుర్కొనే కఠినమైన సవాలు. అర్ష్‌దీప్ సింగ్ తొలిసారి టెస్ట్ జట్టులోకి ఎంపికయ్యాడు. శార్దుల్ ఠాకూర్ కూడా జట్టులోకి తిరిగి వచ్చాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుతంగా రాణించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తమ స్థానాన్ని నిలుపుకోగలిగారు. సాయి సుదర్శన్, కరుణ్ నాయర్ కూడా జట్టులో ఉన్నారు. %ఖూా% 2025లో గుజరాత్ టైటాన్స్ తరపున అద్భుతమైన బ్యాటింగ్ చేసినందుకు సుదర్శన్ కు బహుమతి లభించింది. కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత టీమ్ ఇండియాలోకి తిరిగి వచ్చాడు. 2024-25 రంజీ ట్రోఫీలో విదర్భ తరపున ఆడుతున్నప్పుడు అతను 863 పరుగులు చేశాడు. అందుకే ఇప్పుడు సెలెక్టర్లు అతనికి చాలా కాలం తర్వాత అవకాశం ఇచ్చారు.ఇంగ్లండ్లో జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో పేస్ అటాక్‌కు నాయకత్వం వహిస్తాడు. అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ వంటి ఫాస్ట్ బౌలర్లు కూడా బుమ్రాకు మద్దతుగా ఉంటారు. స్పిన్ బౌలింగ్ బాధ్యత కుల్దీప్ యాదవ్, జడేజా భుజాలపై ఉంటుంది. భారత్ %జం% ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ మొదటి టెస్ట్ మ్యాచ్ లీడ్స్‌లో జరగనుండటం గమనించదగ్గ విషయం. దీనితో, 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చక్రం ప్రారంభమవుతుంది. రెండవ టెస్ట్ బర్మింగ్‌హామ్‌లో, మూడవ టెస్ట్ లార్డ్స్‌లో నాల్గవ టెస్ట్ మాంచెస్టర్‌లో జరుగుతుంది. టెస్ట్ సిరీస్‌లోని చివరి 5వ మ్యాచ్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జరుగుతుంది. కాగా 2020లో ఆస్ట్రేలియాపై గిల్ టెస్టు క్రికెట్?లో ఎంట్రీ ఇచ్చాడు. టెస్టుల్లోనూ గిల్ ఓపెనర్?గానే ప్రస్థానం ప్రారంభించాడు. వచ్చీ రావడంతోనే ఓపెనర్?గా బరిలోకి దిగిన గిల్ రెండు ఇన్నింగ్స్?ల్లో వరుసగా 45, 35లి స్కోర్లు నమోదు చేశాడు. అలా ఓపెనింగ్ స్థానాన్ని పరిమితం చేసుకున్న గిల్, ఇంటాబయట అనేక విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటివరకు 32 టెస్టులకుగానూ గిల్ 59 ఇన్నింగ్స్?ల్లో బ్యాటింగ్?కు దిగాడు. 35 యావరేజ్?తో 1893 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 128 టెస్టుల్లో గిల్?కు అత్యధిక స్కోర్?గా ఉంది. కాగా, రోహిత్ రిటైర్మెంట్? తర్వాత టీమ్‌ఇండియాకు కొత్త కెప్టెన్ ఎవరా అని పెద్ద చర్చే జరిగింది. తొలి నుంచి ప్రచారం జరిగినట్లుగానే సెలక్టర్లు కూడా గిల్ పేరు ఖరారు చేశారు. దీంతో రోహిత్ వారసుడిగా గిల్ కొత్త అధ్యాయం మొదలు పెట్టనున్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్?లో జట్టును నడిపించడం సవాలుతో కూడుకున్న పనే. అందులోనూ అత్యుత్తమ జట్టైన టీమ్‌ఇండియాకు కెప్టెన్సీ వహించడంతో గిల్?పై భారీగానే అంచనాలు ఉన్నాయి. కెప్టెన్?గా తొలి సిరీస్‌తోనే గిల్‌కు కఠిన పరీక్ష ఎదురుకానుంది. ఇంగ్లాండ్ గడ్డపై సిరీస్? నెగ్గడం గిల్ ముందున్న అసలైన సవాల్. పైగా ఈ సిరీస్?తోనే డబ్ల్యూటీసీ సైకిల్ ప్రారంభం అవ్వనుండడం వల్ల టీమ్‌ఇండియా ఫ్యాన్స్? ఘనమైన ఆరంభం ఆశిస్తున్నారు. ఇక జట్టులో తనకంటే సీనియర్లు బుమ్రా, రాహుల్, జడేజాను ఎలా సమన్వయం చేస్తాడన్నది ఆసక్తికరం. ఐసీసీ ఈవెంట్లలో భారత్? ఇప్పటివరకు డబ్ల్యూటీసీ టైటిల్ మాత్రమే నెగ్గలేదు. ఈ టోర్నీలో రెండుసార్లు ఫైనల్?కు చేరుకున్నా, డబ్ల్యూటీసీ టైటిల్ భారత్?కు కలగానే మిగులుతోంది. విరాట్ కెప్టెన్సీలో 2021, రోహిత్ సారథ్యంలో 2023లో టీమ్‌ఇండియాకు ఫైనల్?లో నిరాశే మిగిలింది. ఇక కొత్త కెప్టెన్ గిల్ నేతృత్వంలోనైనా భారత్ డబ్ల్యూటీసీ 'గద' అందుకోవాలని టీమ్‌ఇండియా ఫ్యాన్స్ అతడికి ఫ్యాన్స్ ఆల్? ది బెస్ట్ చెబుతున్నారు.



## యువరాజ్ సింగ్‌కు కొత్త బాధ్యత

క్రికెట్ లెజెండ్, 2011 ప్రపంచ కప్ విజేత జట్టులోని కీలక సభ్యుడు యువరాజ్ సింగ్ ఇప్పుడు కొత్త ఇన్నింగ్స్ షురూ చేశాడు. ఈసారి యువీ భారత్ తోపాటు ప్రపంచవ్యాప్తంగా క్రీడల వృద్ధిని పునరుజ్జీవింపజేయడం లక్ష్యంగా ప్రొలిథిక్ టాలెంట్ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ అనే కొత్త అథ్లెట్ నిర్వహణ సంస్థను ప్రారంభించారు. సిక్స్-హిట్స్ పరాక్రమానికి..భారత్ 2011 ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన యువరాజ్ సింగ్, భారత్ వెలుపల అథ్లెటిక్స్ అభివృద్ధి కోసం ప్రొలిథిక్ టాలెంట్ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించనున్నాడు. దీనికోసం ఏజెన్సీ భారత క్రికెట్, ఐపీఎల్ స్టార్ అభిషేక్ శర్మను కూడా ఎంపిక చేసింది. కోచింగ్ ప్రపంచంలో సిక్సర్లు కొట్టనున్న యువరాజ్ సింగ్ కు పెద్ద బాధ్యత అప్పగించింది.ప్రొలిథిక్‌లో మెంటర్‌షిప్ పాత్రలో చేరడం గురించి యువరాజ్ సింగ్ మాట్లాడుతూ, 'నా ప్రయాణాన్ని తిరిగి చూసుకున్నప్పుడు, ఏదైనా క్రీడా కెరీర్‌లో మనుగడ సాగించడానికి, విజయం సాధించడానికి సరైన మార్గదర్శకత్వం, ఫిట్‌నెస్, ఆహారం, మానసిక బలం ఎంత ముఖ్యమో నేను గ్రహిస్తాను. మనం ప్రొలిథిక్ తో చేస్తున్నది నేను ప్రారంభించినప్పుడు నాకు ఉంటే బాగుండు అని నేను కోరుకుంటున్నాను. ఒక బ్రాండ్ మాత్రమే కాకుండా ఒక అథ్లెట్ సమగ్ర అభివృద్ధిని చూసే బృందం. ఈ సహకారం తరువాతి తరాన్ని మానసికంగా మరింత పదునుగా, బలంగా, మరింత సిద్ధంగా ఉండేలా శక్తివంతం చేస్తుందని చెప్పుకొచ్చాడు. ప్రొలిథిక్ ఎఫర్ట్ డైరెక్టర్.. 200 నాటౌట్ సినిమా వ్యవస్థాపకుడు రవి భాగ్‌చంద్కా మాట్లాడుతూ, 'ప్రతి అథ్లెట్‌లోని అత్యుత్తమ ప్రతిభను బయటకు తీసుకురావడానికి మేము సమిష్టిగా కృషి చేస్తున్నందున ఈ వెంచర్ పరివర్తన చెందుతుందని నేను నమ్ముతున్నాను. మనం చేపట్టబోయే ఉత్తేజకరమైన మిషన్ ఖచ్చితంగా గేమ్ ఛేంజర్ అవుతుంది. అబుదాబి %ు%10, మాక్స్ 60 కరేబియన్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొన్న న్యూయార్క్ స్ట్రైకర్స్ యజమాని సాగర్ ఖన్నా మాట్లాడుతూ, 'క్రీడలలో రాణించడానికి మద్దతు ఇవ్వడమే మా లక్ష్యం అభిషేక్ వంటి మంచి ప్రతిభ ఉన్న ఆటగాళ్లతో పనిచేయడం మాకు అలా చేయడంలో సహాయపడుతుంది' అని అన్నారు.

## యువ ఆటగాళ్లకు అవకాశం లభించింది

**భారత జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్**

ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టును ప్రకటించారు. స్టార్ ఆటగాళ్లు లేకపోవడంతో యువ ఆటగాళ్లకు అవకాశం లభించింది. కానీ కొంత మంది స్టార్ ఆటగాళ్లను కూడా ఇప్పటికీ జట్టులో చేర్చలేదు. శ్రేయస్ అయ్యర్, దేవదత్ పడిక్కల్, మహ్మద్ షమీలకు జట్టులో అవకాశం ఇవ్వలేదు. ఈ ఆటగాళ్లు జట్టులో లేకపోవడానికి గల కారణాన్ని భారత జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా సమావేశంలో వివరించారు. ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కోసం కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేయగా.. వైస్ కెప్టెన్‌గా రిషబ్ పంత్ ను ఎంపిక చేశారు. అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ చాలా కాలంగా టెస్ట్ జట్టులో లేడు. 2023లో జరిదిన ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌లో మహ్మద్ షమీ తన చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఇంగ్లాండ్ పర్యటనలో మహ్మద్ షమీకి అవకాశం రాలేదనే ప్రశ్నకు అజిత్ అగార్కర్ స్పందిస్తూ.. గత వారం మహ్మద్ షమీకి కొంత ఇబ్బంది ఎదురైందని.. ఈ క్రమంలో షమీ కొన్ని ఎంఆర్ఐలు చేయించుకోవాల్సి వచ్చిందని వెల్లడించారు. మహ్మద్ షమీ 5 టెస్టులు ఆడలేడన్నారు. షమీకి పనిభారం ఉండాల్సినంత ఎక్కువగా ఉందని తాను అనుకోనని.. బయటకు వస్తాడని వైద్యులు చెప్పారన్నారు. షమీ ఏదైనా పాత్ర పోషిస్తాడని తాము ఆశించామన్నారు. కానీ షమీ ఫిట్‌గా లేకుంటే వేచి ఉండటానికి బదులు ఫిట్‌గా ఉన్న, అందుబాటులో ఉన్న ఆటగాళ్లను ఎంచుకుంటామన్నారు.దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన శ్రేయస్ అయ్యర్‌కు కూడా జట్టులో అవకాశం దక్కలేదు. దీని గురించి అజిత్ అగార్కర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అవును శ్రేయస్ అయ్యర్ దేశీయ క్రికెట్‌లో బాగా రాణించాడు. కానీ ప్రస్తుతం శ్రేయస్‌కు జట్టులో చోటు లేదు." అని అన్నారు. అదే సమయంలో ఐపీఎల్‌లో గాయపడిన దేవదత్ పడిక్కల్‌కు కూడా ఈ పర్యటనలో అవకాశం రాలేదు. దేవదత్ పడిక్కల్‌కు ఆస్ట్రేలియా పర్యటనలో ఆడే అవకాశం వచ్చింది. ఈ క్రమంలో పడిక్కల్‌కు అవకాశం వస్తుందని భావించారు. కానీ ఫిట్‌నెస్ సరిగా లేకపోవడం వల్ల అతడిని తొలగించారు.




## విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుంది

**టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడు**

**కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ కీలక ప్రకటన**



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంపై కొంతమంది అభిమానులకు ఇప్పటికీ నమ్మకం లేదు. చాలా మంది విరాట్ కోహ్లీ తన రిటైర్మెంట్‌ను తిరిగి తీసుకొని టెస్ట్ క్రికెట్‌కు తిరిగి రావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో కొంత మంది మాజీ భారత క్రికెటర్లు కూడా విరాట్ కోహ్లీ కొంచెం ముందుగానే రిటైర్ అయ్యారని భావిస్తున్నారు. ఇందులో వీరేంద్ర సెహ్వాగ్ పేరు కూడా ఉంది. విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌పై వీరేంద్ర సెహ్వాగ్ నుంచి మరోసారి కీలక ప్రకటన వెలువడింది. ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 43 పరుగుల మంచి ఇన్నింగ్స్ ఆడాడు. దీన్ని చూసిన వీరేంద్ర సెహ్వాగ్ మరోసారి తాను ఇంకా రెండేళ్లు టెస్ట్ క్రికెట్ ఆడగలిగేవాడని అన్నాడు. ఖచ్చితంగా విరాట్ టెస్ట్ ఫార్మాట్ నుంచి చాలా త్వరగా రిటైర్ అయ్యాడని తాను అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ తన ఫిట్‌నెస్‌ను గమనిస్తే.. ఇంకా రెండు సంవత్సరాలు సులభంగా ఆడగలిగేవాడని వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కానీ ఈ నిర్ణయం వెనుక గల కారణాలను విరాట్ కోహ్లీ మాత్రమే చెప్పగలడని పేర్కొన్నాడు. ఇది కోహ్లీ వ్యక్తిగత నిర్ణయమని లేదా విరాట్ అలసిపోయినట్లు అనిపిస్తుందని సెహ్వాగ్ అన్నాడు. ఐపీఎల్ 2025 తర్వాత టీమిండియా జూన్‌లో ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. భారత్, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. మే 12న సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ కంటే ముందు రోహిత్ శర్మ మే 7న సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇద్దరు దిగ్గజాలు వారం వ్యవధిలో రిటైర్మెంట్ ప్రకటించడంతో అభిమానులు చాలా ఆశ్చర్యపోయారు.

## ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్లపై బీసీసీఐ చర్యలు

**స్లో ఓవర్ రేట్ కారణంగా జరిమానా విధింపు**

ఐపీఎల్ 2025లో శుక్రవారం రాత్రి సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య మ్యాచ్ జరిగింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించినందున ఈ విజయం జట్టుపై ఎటువంటి ప్రభావం చూపదు. మరోవైపు ఓటమి తర్వాత ఆర్సీబీ పాయింట్ల పట్టికలో ఖచ్చితంగా నష్టాన్ని చవిచూసింది. మ్యాచ్ తర్వాత ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్, సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్‌పై బీసీసీఐ చర్య తీసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఇషాన్ కిషన్ 48 బంతుల్లో 94 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇది కాకుండా అభిషేక్ శర్మ 34 పరుగులు చేశాడు. ఆర్సీబీ తరఫున బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఆర్సీబీ జట్టు 19.5 ఓవర్లలో 189 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆర్సీబీ తరఫున బ్యాటర్లలో ఫిల్ సాల్ట్ 32 బంతుల్లో అత్యధికంగా 62 పరుగులు చేశాడు. ఇది కాకుండా విరాట్ కోహ్లీ 25 బంతుల్లో 43 పరుగులు చేశాడు. హైదరాబాద్ తరఫున బౌలర్లలో కెప్టెన్ పాట్ కమిన్స్ గరిష్టంగా 3 వికెట్లు పడగొట్టాడు.

## పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఆర్సీబీ

ఐపీఎల్ 2025లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్??లో సన్?రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఘన విజయం సాధించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్?లో 42 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంపై కన్నేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు షాక్ ఇచ్చింది హైదరాబాద్ జట్టు. అయితే ఈ ఓటమితో ఆర్సీబీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది. పంజాబ్ కింగ్స్ జట్టు రెండో స్థానానికి చేరుకుంది. అదే సమయంలో పాయింట్ల పరంగా (17) ఇరు జట్లకు ఒకటే కాగా నెట్‌రన్‌రేట్‌లో మాత్రం పంజాబ్ (ం0.389) కంటే ఆర్సీబీ (ం0.255) వెనుకబడింది. అందుకే ఆర్సీబీని వెనక్కినెట్టింది పంజాబ్. ఆ జట్టుకు ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉండగా బెంగళూరుకు ఒకటే మిగిలి ఉంది.టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 231 పరుగులు చేసింది. తొలి డౌన్‌లో వచ్చిన ఇషాన్ కిషన్ (94లిబీ 48బంతుల్లో 7ఐ4, 5ఐ6) అర్ధశతకంతో చెలరేగాడు. త్రుటిలో శతకం తప్పినా తన ఇన్నింగ్స్?తో అదరగొట్టాడు. క్రీజులో నిలదొక్కుకుంటూ బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ(34బీ 17 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అనికేత్ వర్మ (26బీ 9 బంతుల్లో 1ఐ4, 3ఐ6), క్లాసెన్ (24బీ 13 బంతుల్లో 2ఐ4, 2ఐ6) బాగానే ఆడారు.హైదరాబాద్ బ్యాటర్లలో నితీశ్ రెడ్డి (4) మినహా మిగతావారంతా కనీసం ఒక్క ఫోర్ కొట్టకుండా క్రీజును వీడలేదు. అభినవ్ మనోహర్ (12బీ 11 బంతుల్లో 1ఐ4), కమిన్స్ ( 13లిబీ 6 బంతుల్లో 1ఐ4) ఫర్వాలేదనిపించారు. బెంగళూరు బౌలర్లలో రొమారియో షెపర్డ్ 2 వికెట్లు పడగొట్టగా, భువనేశ్వర్, లుంగి ఎంగిడి, సూయష్, కృనాల్ తలో వికెట్ పడగొట్టారు. భారీ లక్ష్యంతో రాయల్? ఛాలెంజర్స్ బెంగళూరు 189 పరుగులకే ఆలౌటైంది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ తప్ప మిగతా నిరాశపరిచారు. తద్వారా ఓటమి చవిచూసింది.



# విశ్వజి

## సమ్మర్‌లో ఈ అట్లే తినాలి.. శరీరానికి చలువతో పాటు ఆరోగ్యం కూడా,ఎలా చేయాలంటే..




మజ్జిగ చుక్క అట్లు దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలలో చాలా ప్రసిద్ధి చెందిన ఒక సాంప్రదాయ అల్పాహారం. పుల్లటి మజ్జిగను ఉపయోగించడం వల్ల ఈ అట్లు ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటాయి. ఇవి తేలికగా జీర్ణమవుతాయి, వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి సహాయపడతాయి. మజ్జిగ చుక్క అట్లు ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి కావలసిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి. మజ్జిగ చుక్క అట్లు తయారీకి కావలసిన పదార్థాలు -బియ్యం పిండి - 1 కప్పు -పుల్లటి మజ్జిగ - 1 1/2 కప్పులు -ఉల్లిపాయ - 1 చిన్నది -పచ్చిమిర్చి - 2-3 -అల్లం - 1/2 అంగుళం ముక్క -కొత్తిమీర - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1/2 టీస్పూన్ -ఉప్పు - రుచికి సరిపడా -నూనె లేదా నెయ్యి - అట్లు వేయించడానికి తగినంత %ూాఎజవతీఱంవఎవత్% మజ్జిగ చుక్క అట్లు తయారీ విధానం -ఒక పెద్ద గిన్నెలో బియ్యం పిండి వేయాలి. అందులో పుల్లటి మజ్జిగను కొద్ది కొద్దిగా వేస్తూ ఉండలు లేకుండా బాగా కలపాలి. పిండి మజ్జిగలో పూర్తిగా కలిసిపోయి దోస పిండి కంటే కొంచెం పలుచగా ఉండేలా చూసుకోవాలి. -ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, తురిమిన అల్లం, తరిగిన కొత్తిమీర, జీలకర్ర వేసి బాగా కలపాలి. -రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండిని కనీసం 15-20 నిమిషాల పాటు నాననివ్వాలి. ఇలా నానబెట్టడం వల్ల అట్లు మరింత మెత్తగా వస్తాయి. -స్టవ్ మీద ఒక నాన్-స్టిక్ పెనం లేదా సాధారణ పెనం ఉంచి వేడి చేయాలి. పెనం వేడెక్కిన తర్వాత కొద్దిగా నూనె లేదా నెయ్యి వేసి పెనం అంతా స్ప్రెడ్ చేయాలి. -ఒక గరిటెడు పిండిని తీసుకొని వేడెక్కిన పెనం మీద గుండ్రంగా పలుచగా పోయాలి. -అట్టు అంచులు కొంచెం ఎండినట్లుగా కనిపించినప్పుడు దానిపై కొద్దిగా నూనె లేదా నెయ్యి వేయాలి. -అట్టు ఒకవైపు బంగారు రంగులోకి వచ్చాక దానిని జాగ్రత్తగా తిప్పి రెండోవైపు కూడా కాల్చాలి. రెండు వైపులా బాగా కాలి బంగారు రంగులోకి వచ్చాక పెనం నుండి తీసి ప్లేట్‌లో పెట్టుకోవాలి. -ఇలాగే మిగిలిన పిండితో కూడా అట్లను వేసుకొని వేడి వేడిగా చట్నీ లేదా సాంబార్‌తో సర్వ్ చేయాలి. కొబ్బరి చట్నీ, టమాటో చట్నీ లేదా అల్లం చట్నీతో ఈ అట్లు చాలా రుచిగా ఉంటాయి. పొద్దున్నే ఈ పూరీ తింటే రోగాలన్నీ పరార్..షుగర్ పేషెంట్లు కూడా హాయిగా తినొచ్చు..ఎలా చేయాలంటే మజ్జిగ చుక్క అట్లు ప్రయోజనాలు మజ్జిగ చుక్క అట్లు కేవలం రుచికరమైనవే కాకుండా ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయి. వాటిలోని ముఖ్యమైన ప్రయోజనాలు ఏంటో చూడండి. తక్కువ కేలరీలు ఇతర అల్పాహారాలతో పోలిస్తే మజ్జిగ చుక్క అట్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి లేదా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనుకునే వారికి ఇది మంచి ఆప్షన్. నూనెను తక్కువగా ఉపయోగిస్తే కేలరీల మొత్తాన్ని మరింత తగ్గించవచ్చు. తేలికగా జీర్ణమవుతాయి మజ్జిగ, బియ్యం పిండి తేలికగా జీర్ణమయ్యే పదార్థాలు. కాబట్టి ఈ అట్లు కడుపుకు తేలికగా ఉంటాయి,

## మండే ఎండల్లో కూడా ఫ్రెష్ లుక్..
# ఇలా చేస్తే మీ చర్మం మెరిసిపోవాల్సిందే



మిగతా సీజన్ లతో పోల్చితే ఎండాకాలంలో చర్మం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా చాలా ముఖ్యం. సమ్మర్ లో ఉండే బలమైన సూర్యకాంతి మరియు వేడి గాలుల కారణంగా, చర్మం పొడిగా మారుతుంది,చర్మం నల్లగా మారడం పెరుగుతుంది. కొన్నిసార్లు మండుతున్న అనుభూతి కూడా కలుగుతుంది. ఈ సమయంలో చాలామంది దానిని నివారించడానికి అనేక ప్రొడక్ట్ లను వాడుతుంటారు. అయితే రసాయన ఉత్పత్తులకు బదులుగా సహజ వస్తువులను ఉపయోగించడం ప్రయోజనకరం. దోసకాయతో తయారు చేసిన టోనర్ సమ్మర్ లో చర్మానికి మేలు చేస్తుంది. వేసవిలో కూడా మీ చర్మం తాజాగా, మెరుస్తూ ఉండాలని మీరు కోరుకుంటే మీ చర్మ సంరక్షణ దినచర్యలో దోసకాయ టోనర్ ను చేర్చుకోవచ్చు. దోసకాయతో తయారు చేసిన టోనర్.. చర్మాన్ని చల్లబరచడమే కాకుండా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. దోసకాయ టోనర్ ఎలా తయారు చేయాలి ఒక ఫ్రెష్ కీర దోసకాయని శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసుకోండి. ఇప్పుడు ఈ ముక్కలను మిక్సీలో వేసి కొంచెం నీరు పోసి గ్రైండ్ చేయాలి. తర్వాత ఈ మిశ్రమాన్ని జల్లెడ ద్వారా వడకట్టి దానికి ఒక చెంచా రోజ్ వాటర్, ఒక చెంచా అలోవెరా జెల్ జోడించండి. మీకు కావాలంటే మీరు కొన్ని చుక్కల నిమ్మరసం కూడా జోడించవచ్చు. ఇప్పుడు ఈ టోనర్ ను స్ప్రే బాటిల్‌లో నింపి ఫ్రిజ్‌లో ఉంచండి. వేసవి కాలంలో కోల్డ్ టోనర్ చర్మానికి మరింత ఉపశమనం ఇస్తుంది. దోసకాయ టోనర్ ఎలా అప్లై చేయాలి? దీన్ని ఉపయోగించే ముందు మీ ముఖాన్ని బాగా కడగాలి. తర్వాత దాన్ని నేరుగా ముఖంపై స్ప్రే చేయండి లేదా కాటన్ ప్యాడ్ సహాయంతో తేలికగా అప్లై చేయండి. చర్మం తేమగా, తాజాగా ఉండటానికి ఉదయం, రాత్రి రెండు సమయాల్లోనూ దీన్ని అప్లై చేయడం మంచిది. మేకప్ వేసుకునే ముందు కూడా మీరు దీన్ని అప్లై చేసుకోవచ్చు. ఇది మేకప్‌ను బాగా సెట్ చేస్తుంది, చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. ఎండలోంచి బయటకు వచ్చిన తర్వాత దీన్ని అప్లై చేయడం వల్ల చర్మం చల్లబడి చికాకు తగ్గుతుంది. చర్మానికి దోసకాయ టోనర్ వల్ల కలిగే కొన్ని ముఖ్య ప్రయోజనాలు చర్మాన్ని చల్లబరుస్తుంది వేసవిలో తీవ్రమైన సూర్యకాంతి, వేడి గాలుల కారణంగా చర్మం పొడిగా, నీరసంగా మారుతుంది. ఈ సమయంలో దోసకాయ టోనర్ చర్మాన్ని చల్లబర్చి ఉపశమనం ఇస్తుంది. దీనివల్ల ముఖం ఫ్రెష్ గా, రిలాక్స్‌గా ఉంటుంది. తేమను నిలుపుకుంటుంది దోసకాయలో పుష్కలంగా నీరు ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది చర్మం పొడిబారడాన్ని తొలగించి, తేమను నిలుపుకుని చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. టానింగ్ తగ్గిస్తుంది వేసవిలో సూర్యకాంతి కారణంగా టానింగ్ సమస్య సర్వసాధారణం అవుతుంది. దోసకాయ టోనర్ చర్మంపై ఉన్న టానింగ్ ను తేలికపరచడంలో సహాయపడుతుంది. చర్మానికి మునుపటిలా సహజమైన టోన్‌ను ఇస్తుంది. చెమటతో బాగా ఇబ్బందిపడుతున్నారా?..జస్ట్ ఇలా చేస్తే చెమట,దుర్వాసన ఉండవ్! చర్మాన్ని మెరిసేలా చేస్తుంది మీ ముఖం నీరసంగా కనిపిస్తే దోసకాయ టోనర్‌ను ఉపయోగించవచ్చు. ఇది చర్మాన్ని రిఫ్రెష్ చేసి సహజమైన మెరుపును ఇస్తుంది. దీనివల్ల ముఖం మెరుస్తూ, ఆరోగ్యంగా కనిపిస్తుంది.

# మామిడిపండు.. ఆరోగ్య ప్రయోజనాలు మెండు.. కానీ!





వేసవికాలంలో దొరికే సీజనల్ పండు మామిడి పండు. మామిడి పండ్లను ఇష్టపడనివారు దాదాపు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. పండ్లలో రారాజు గా ఉండే మామిడిపండు అనేక ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. ఇక మామిడి పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం.

మామిడి పండ్లలో ఫుల్ పోషకాలు
మామిడి పండ్లలో విటమిన్ ఏ, విటమిన్ ఈ, విటమిన్ సి, బీటా కెరోటిన్, పొటాషియం, మెగ్నీషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. మామిడి పండ్లలో ఉండే విటమిన్ ఏ, విటమిన్ ఈ కారణంగా యాక్నె సమస్యలు లేకుండా ఉంటాయి. మామిడి ఇతర చర్మ సమస్యలను కూడా తొలగిస్తుంది. మామిడిపండ్ల తో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది.

మామిడితో ఆరోగ్య ప్రయోజనాలు
. చర్మంపైన ముడతలు తొలగిపోవడం మాత్రమే కాకుండా, చర్మం హైడ్రేట్ అవుతుంది. చర్మ ఆరోగ్యానికి మామిడి ఎంతో మేలు చేస్తుంది. మామిడి పండ్లలో బీటా కెరటిన్ పుష్కలంగా ఉంటుంది. మామిడి పండులో ఉండే విటమిన్ సి, ఫైబర్ కారణంగా శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మామిడి జీర్ణ సంబంధిత సమస్యలను పరిష్కరిస్తుంది. మామిడి పండులో ఉండే పొటాషియం, మెగ్నీషియం కారణంగా అధిక రక్తపోటు తగ్గుతుంది. రక్త సరఫరా మెరుగుపడుతుంది.

మామిడి పండుతో శృంగార సమస్యలు దూరం
మామిడిపండులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉండటం వల్ల ఇది ఆస్తమా నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండులో ఉండే పోషకాలు తల వెంట్రుకల కుదుళ్లకు మంచి పోషకాలను అందిస్తాయి. జుట్టు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. మామిడి పండుతో శృంగార సమస్యలు దూరమవుతాయి. ముఖ్యంగా పురుషులలో శృంగార సామర్థ్యాన్ని మామిడి పండ్లు పెంచుతాయి.

మామిడి పండ్లతో వ్యాధి నిరోధకశక్తి
మామిడి పండ్లలో ఉండే విటమిన్ ఏ కారణంగా కంటి సమస్యలు దూరమవుతాయి. యాంటీ ఆక్సిడెంట్లు వివిధ రకాల క్యాన్సర్ల నుండి మనల్ని రక్షిస్తాయి . మామిడి పండ్లు వ్యాధి నిరోధక శక్తిని బాగా మెరుగుపరుస్తాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను అందించే మామిడి పండ్లను పరిమిత మోతాదులో తింటే మంచి ప్రయోజనాలు ఉంటాయి. మితం లేకుండా తింటే ఇవి అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతాయి.

# మార్కెట్

## కుప్పకూలిన సెన్సెక్స్, నిఫ్టీ.. రూ.11 లక్షల కోట్ల సంపద ఆవిరి

ప్రపంచ మార్కెట్లను ట్రేడ్ వార్ భయాలు ముంచెత్తడంతో, భారతీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవిచూశాయి.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరస్పర సుంకాల భయాల నేపథ్యంలో రిస్క్-ఆఫ్ సెంటిమెంట్ నెలకొనడంతో, సెన్సెక్స్ , నిఫ్టీ 50 సూచికలు నష్టాలను మిగిల్చాయి.. సెన్సెక్స్ 930.67 పాయింట్లు ( 1.22 శాతం ) పతనమై 75,364.69 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 345.65 పాయింట్లు ( 1.49 శాతం ) నష్టపోయి 22,904.45 వద్ద స్థిరపడింది. మార్కెట్లో కేవలం 1081 షేర్లు మాత్రమే లాభపడగా, ఏకంగా 2721 షేర్లు నష్టాల బాట పట్టాయి. 131 షేర్లలో మాత్రం ఎటువంటి మార్పు లేదు. ఈ రాశులకు అఖండ సంపదను ప్రసాదిస్తున్న సూర్య భగనువాడు మదుపర్లు తమ ఈక్విటీ హోల్డింగ్‌లను విక్రయించడంతో, ఒక్కసారిగా 11 లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోయింది. నిఫ్టీ 50 సూచికలో, %ాచీ+జ%, హిందాల్కో, సిప్లా వంటి దిగ్గజ కంపెనీలు వరుసగా ఆరు శాతానికి పైగా కుప్పకూలాయి. సుంకాల భయాలతో అమ్మకాలు ఊపందుకోవడంతో మార్కెట్ మరింత క్షీణించింది. 5 ఆటో, ఫార్మా, ఐటీ, మెటల్ రంగాల సూచీలు భారీగా పడిపోవడంతో, అన్ని రంగాల సూచీలు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 , నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 మధ్యాహ్నం సెషన్‌లో మూడు శాతం వరకు పడిపోవడంతో చిన్న , మధ్య తరహా మార్కెట్లు కూడా తీవ్రంగా నష్టపోయాయి.23,300 మార్క్ దాటి నిఫ్టీ.. ఐటీ, బ్యాంకింగ్ షేర్లకు భారీ మద్దతు" "అంచనాలకు మించిన పరస్పర సుంకాలు, ప్రపంచ వృద్ధి, ద్రవ్యోల్బణం, కంపెనీల ఆదాయాలపై పెరిగిన అనిశ్చితి కారణంగా పెట్టుబడిదారులు మరింత జాగ్రత్తగా వ్యవహరించే అవకాశం ఉంది," అని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. "భారతీయ మార్కెట్, చాలా రంగాల, స్టాక్‌ల అధిక వాల్యుయేషన్లు సంభావ్య నష్టాలను పెద్దగా పట్టించుకోలేదని సూచిస్తున్నాయని అభిప్రాయపడుతున్నారు.

## ఈపీఎఫ్‌పై వడ్డీ రేటును ప్రకటించిన కేంద్రం.. ఈ సారి ఎంతో తెలుసా..?




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ వడ్డీ రేటును కేంద్రం ప్రకటించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్ ఖాతాలో డిపాజిట్లపై వడ్డీ రేటును 8.25శాతం వద్ద కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ ఫిబ్రవరి 28న జరిగిన సమావేశంలో వడ్డీ రేటును 8.25శాతం వద్దనే కొనసాగించాలని నిర్ణయించింది. అంతకుముందు 2023-24 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును 0.10శాతం పెంచి 8.15శాతానికి పెంచిన విషయం తెలిసిందే. 2022-23లో 0.05శాతం పెంచి 8.10శాతం నుంచి 8.15శాతానికి పెంచింది. 2022లో ఈపీఎఫ్‌వో ఏడుకోట్ల మందికిపైగా చందాదారుల కోసం 2021-22 సంవత్సరానికి ఈపీఎఫ్‌వో వడ్డీని నాలుగు దశాబ్దాలకుపైగా 8.1శాతానికి తగ్గించింది. ఈ వడ్డీ రేటు 2020-21లో 8.5 శాతంగా ఉంది. అంతకుముందు 2020-21 సంవత్సరానికి ఈపీఎఫ్‌పై 8.10 శాతం వడ్డీ రేటు ఉండగా.. 1977-78 తర్వాత ఇదే అత్యల్పం. ఆ సమయంలో ఈపీఎఫ్ వడ్డీ రేటు కేవలం ఎనిమిది శాతం మాత్రమే. అయితే, ఈపీఎఫ్‌వో ??2019-20కి ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీ రేటును ఏడు సంవత్సరాల కనిష్ట స్థాయి 8.5 శాతానికి తగ్గించింది. ఇది 2018-19లో 8.65 శాతంగా ఉన్నది. ఈపీఎఫ్‌వో చందాదారులకు 2016-17లో 8.65 శాతం వడ్డీ రేటును, 2017-18లో 8.55 శాతం వడ్డీ రేటును అందించింది. వడ్డీ రేటు కొంచెం ఎక్కువగా ఉంది. 2015-16లో 8.8 శాతం చెల్లించింది. రిటైర్మెంట్ ఫండ్ బాడీ 2013-14.. 2014-15లో 8.75 శాతం వడ్డీని ఇచ్చింది. ఇది 2012-13లో 8.5 శాతం కంటే ఎక్కువగా ఉంది. 2011-12 సంవత్సరంలో వడ్డీ రేటు 8.25 శాతంగా ఉన్నది.

## మార్కెట్లకు ట్రంప్ సెగ

ముంబై : దేశీయ ఈక్విటీ మార్కెట్లకు ట్రంప్ టారిఫ్‌ల సెగ గట్టిగానే తాకింది. దేశీయ దిగుమతులపై 27 శాతం అదనపు సుంకాలు విధించనున్నట్టు ప్రకటించడంతో మదుపరులు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యారు. దీంతో నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. ఇంట్రాడేలో 800 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్ మార్కెట్ ముగిసే సమయానికి 322.08 పాయింట్లు పడిపోయి 76,295.36 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 82.25 పాయింట్లు కోల్పోయి 23,250.10 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 186 పాయింట్లు కోల్పోయింది. అయితే సూచీలు భారీగా నష్టపోయినప్పటికీ మదుపరుల సంపద పెరగడం విశేషం. బీఎస్ఈ నమోదిత సంస్థల విలువ రూ.35,170.32 కోట్లు పెరిగి రూ.4,13,33.265.92 కోట్లకు చేరుకున్నది. అమ్మకాల్లో ఐటీ షేర్లు ఐటీ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. ట్రంప్ ప్రతీకార సుంకాలను విధించడంతో ఈ రంగానికి చెందిన సూచీలు 10 శాతం వరకు నష్టపోయాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్ అత్యధికంగా 9.92 శాతం నష్టపోగా, కాఫోర్జ్ 7.77 శాతం, కేపీఐటీ టెక్నాలజీ 7.66 శాతం, టీసీఎస్ 3.98 శాతం, టెక్ మహీం ద్రా 3.79 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీ షేరు 3.71 శాతం, ఇన్ఫోసిస్ 3.41 శాతం, విప్రో 2.75 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ ఐటీ ఇండెక్స్ 1,348.57 పాయింట్లు లేదా 3.78 శాతం నష్టపోయి 34,293.59కి జారుకున్నది.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

### పారిశుధ్య నిర్వహణ ప్రథమ కర్తవ్యం
### ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం



శ్రీకాకుళం : వచ్చేది వర్షాకాలం. వర్షాకాలంఓనే సీజనల్ వ్యాధులు ఇబ్బంది పెడుతాయి. ఏటా ఇలాంటి సమ్యలు చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఇప్పటి నుంచే సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలి. వర్షాకాల వ్యాధులపై చైతన్యం చేయాల్సి ఉంది. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. కరోనా మరోమారు భయపెడుతోంది. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలకు అలవాటు పడాలి. ఇది కొనసాగితే విషజ్వరాలు లేదా, అంటువ్యాధులు ప్రబలవని వైద్యనిపుణులు అంటున్నారు. ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్తాలను, స్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. అయితే కరోనా పరిస్తితి కారణంగా ఇప్పుడు ప్రజలకు గుణపాఠం వచ్చిందనే చెప్పాలి. అయితే ఇది ఎంతకాలం అన్నది కూడా చూడాలి. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలను తీవ్రంగా భయపెట్టింది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం మరో రకంగా కనిపిస్తోంది. పారిశుద్ధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవు తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్ధ్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు.

# మన సంప్రదాయంలో యోగా ముఖ్యం

### అంతర్జాతీయ యోగా నిర్వహించడం అదృష్టం
### హోం మంత్రి వంగలపూడి అనిత



విశాఖపట్నం : భారత్‌లో సంప్రదాయంగా వస్తున్న వ్యవస్థ యోగా అని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. యోగా ఆరోగ్యానికి అవసరమని అన్నారు. నిత్యం యోగాతో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సన్నాహకంలో భాగంగా విశాఖలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రలో మంత్రులు డీబీవీ స్వామి, అనిత పాల్గొన్నారు. విశాఖ బీచ్ రోడ్‌లో యోగాసనాలు వేశారు. అనంతరం మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. 11వ యోగా దినోత్సవం విశాఖలో నిర్వహించనుండటం అదృష్టం అన్నారు. దీనికి ప్రధాని రావడం మరింత సుదినమని అన్నారు. రోజూ గంట ఆసనాలు వేస్తే రోజంతా ఉత్సాహంగా ఉంటాం. వచ్చే నెల 21న విశాఖలో జరిగే యోగా దినోత్సవానికి ప్రధాని మోదీ హాజరవుతారని మంత్రి అనిత తెలిపారు. ఆరోగ్యమే మనకు గొప్ప ఆస్తి అని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, ప్రస్తుతం పాత తరం ఆహారపు అలవాట్ల వైపు అడుగులు వేస్తున్నామని చెప్పారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# వంశీ రెండ్రోజుల కస్టడీ పూర్తి

### వంశీ ఆరోగ్యంపై మాజీమంత్రి పేర్ని నాని ఆరా

విజయవాడ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ రెండు రోజుల కస్టడీ పూర్తి అయ్యింది.. రెండు రోజుల పాటు నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వంశీని కంకిపాడు పోలీసులు ప్రశ్నించారు.. నకిలీ పట్టాల వ్యవహారంపై వంశీ నుంచి వివరాలు సేకరించారు.. అయితే, రాత్రి కంకిపాడు పోలీస్ స్టేషన్‌లోనే ఉన్న వల్లభనేని వంశీ అస్వస్థతకు గురికావడం.. ఆస్పత్రికి తరలించడం.. ఆ తర్వాత మళ్లీ పీఎస్‌కు తీసుకొచ్చి ప్రశ్నించడం జరగగా.. మరోసారి అస్వస్థతకు గురయ్యారు. ఇక, రెండు రోజుల కస్టడీ కూడా పూర్తి కావడంతో.. కంకిపాడు పోలీస్ స్టేషన్ నుంచి వంశీని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు కంకిపాడు పోలీసులు.. వల్లభనేని వంశీకి విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు ముగిసిన తర్వాత తిరిగి విజయవాడ సబ్ జైలుకు తరలించనున్నారు. అయితే గత రాత్రి కంకిపాడు పీఎస్‌లో వల్లభనేని వంశీ తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు కంకిపాడు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న వంశీ సతీమణి పంకజశ్రీ కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి పేర్ని నాని సైతం ఆసుపత్రికి వచ్చారు. ఆసుపత్రిలో వంశీకి చికిత్స అందించారు.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో కంకిపాడు పోలీస్ కస్టడీ లో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. వంశీ ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. మెరుగైన వైద్యం కోసం వంశీని ఎయిమ్స్ కి తరలించాలని పేర్ని నాని ఆసహనం వ్యక్తం చేశారు. కాగా, కంకిపాడు ఆస్పత్రి నుంచి పీఎస్‌కు తరలించి.. ఇక, రెండు రోజుల కస్టడీ ముగియడంతో.. విజయవాడ ఆస్పత్రికి తరలించారు పోలీసులు.

# ఏపీలో క్షీణించిన శాంతి భద్రతలు..

### కూటమి హయాంలో అన్ని వర్గాలకు అవస్థలు : బొత్స సత్యనారాయణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ముఖ్యంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు. శనివారం విజయనగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల కనీస సౌకర్యాలను కల్పించడం, ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయక చేతులెత్తుస్తుందని విమర్శించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ వేసిన ప్రశ్నలకు కూటమి నేతలు సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదిన్నర కూటమి పాలనలో రూ.లక్షా 40 వేలకోట్ల అప్పు తీసుకొచ్చి ప్రజలకు ఒరగబెట్టిదేమి లేదని దుయ్యబట్టారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. వైసీపీ హయాంలో పాలనను ప్రజల వద్దకు చేర్చామని పేర్కొన్నారు. ఇంటివద్దకే ఫించన్లు, రేషన్ సరుకులు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ నేరుగా వచ్చేవని అన్నారు.

# మృగాళ్లను బహిరంగంగా ఉరితీయాలి

### చిన్నారులపై అత్యాచారాలను తీవ్రంగా పరిగణించాలి
### కఠినంగా శిక్షలు వేస్తేనే...నేరాలు తగ్గుతాయన్న భావన




అమరావతి : కఠిన చర్యలు తీసుకోక పోవడం, సకాలంలో శిక్షలు పడకపోవడం వంటి కారణాల వల్ల లైంగిక వేధింపులు, ప్రేమదాడులు, అత్యాచారాలు ఆగడం లేదు. మృగాళ్లు విజృంభిస్తూనే ఉన్నారు. అత్యాచార ఘటనలు సాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటున్నా రోజూ ఎక్కో ఒకచోట ఘటనలు తారసపడుతున్నాయి. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. మరీ ముఖ్యంగా చిన్నారులను కూడా ఈ రాక్షసులు వదిలి పెట్టడం లేదు. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం అనుకున్న వారు కూడా ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ కఠిన చట్టాన్ని తీసుకుని వచ్చి అమలు చేయాల్సిఉంది. కడప జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి, హత్య చేయడం కలకలం రేపింది. దీనిని బట్టి మృగాళ్లలో కించిత్ భయం కూడా కనిపించడం లేదు. కిరాతకుడని ఎన్‌కౌంటర్ చేయడమని ప్రజలాంతా నిలదీసారు. మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకొని రావాలి. ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21రోజుల్లో తీర్పు వచ్చేలా చట్టాలను కఠినం చేయాలి. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. అయితే చట్టాలు ఎన్ని ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడే వారిని బహిరంగ ఉరితీసే విధానం రావాలి.

# విజయవాడలో బాంబు కలకలం..

### బీసెంట్ రోడ్డు, రైల్వే స్టేషన్‌లో బాంబులు పెట్టామని బెదిరింపు కాల్స్



విజయవాడలో బాంబు బెదిరింపు కాల్స్ కలకలం రేపాయి. నగరంలోని రైల్వే స్టేషన్‌తో పాటు బీసెంట్ రోడ్డులో బాంబు పెట్టినట్లుగా కంట్రోల్ రూమ్‌కు వేర్వేరు ఫోన్ కాల్స్ వచ్చాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆయా ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముందుగా బీసెంట్ రోడ్డులోని ఎల్ఐసీ బిల్డింగ్‌లో బాంబు పెట్టినట్లుగా ఓ ఆగంతకుడు శనివారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో విజయవాడ కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. బాంబ్ స్క్వాడ్‌తో కలిసి నాలుగు బృందాలుగా ఏర్పడి బందర్ రోడ్డు నుంచి ఏలూరు రోడ్డు వరకు బీసెంట్ రోడ్డులో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బాంబు బెదిరింపు కాల్ నేపథ్యంలో బీసెంట్ రోడ్డులోని అన్ని షాపులను మూసివేయించారు. సాధారణ ప్రజలు, వ్యాపారులు ఎవరూ ఈ రోడ్డులోకి రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. బీసెంట్ రోడ్డులోని షాపులు, తోపుడు బండ్లను క్షుణ్నంగా తనిఖీ చేశారు. ఎక్కడా బాంబు ఆనవాళ్లు లేకపోవడంతో ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఫేక్ కాల్ అని తేలడంతో మధ్యాహ్నం నుంచి బీసెంట్ రోడ్డులో వ్యాపారాలకు అనుమతినిచ్చారు. ఆ తర్వాత కొద్దిసేపటికే విజయవాడ రైల్వే స్టేషన్‌కు కూడా బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. పాకిస్థాన్‌కు చెందిన హుస్సేన్ అని పేరు చెప్పుకుంటూ హిందీలో ఫోన్ కాల్ మాట్లాడటంతో అప్రమత్తమైన జీఆర్పీ, సీఎస్‌డబ్ల్యూ, బాంబు స్క్వాడ్ బృందాలు రైల్వే స్టేషన్‌లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎక్కడా అనుమానాస్పద వస్తువులేవీ కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫోన్ కాల్‌ను ట్రేస్ చేసిన టెక్నికల్ టీమ్.. దాన్ని ఫేక్ కాల్‌గా నిర్ధారించారు.

# విజయవాడ చంద్రబాబు కాలనీలో విషాదం

### విద్యుత్ షాక్‌తో ముగ్గురు దుర్మరణం

విజయవాడ : విజయవాడ బెంజ్ సర్కిల్ సమీపంలో శనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. చంద్రబాబు కాలనీలోని ఓ భవనంలో కరెంట్ షాక్ తగిలి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో దంపతులతోపాటు–ఇంటికొచ్చిన బంధువు కూడా ఉన్నారు. స్థానిక వివరాల మేరకు... నారా చంద్రబాబు నాయుడు కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్ లో దంపతులు నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం 8 గంటల 20 నిముషాలకు భార్య ముత్యాలమ్మకు కరెంటు షాక్ తగిలి కుప్పకూలిపోయింది. ఆ సమయంలో అక్కడే ఉన్న భర్త ఆమెను కాపాడే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో అతనూ ప్రమాదానికి గురయ్యాడు. వీరిద్దరిని చూసిన వారి బంధువు వారిని కాపాడే ప్రయత్నం చేయగా అతడికి కరెటంట్ షాక్ కొట్టింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతుల్లో ఒకరు ముత్యాలమ్మగా గుర్తించారు. మరో ఇద్దరి వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

### ఇద్దరు మావోయిస్టుల మృతి

రాంచీ : జార్ఖండ్‌లోని లటేహర్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. శనివారం తెల్లవారుజామున భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సందర్భంగా మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందినవారు మావోయిస్టు పార్టీ చీలిక వర్గమైన జార్ఖండ్ జన ముక్తి పరిషత్ చీఫ్ పప్పు లోహరా, ప్రభాత్ గంఝూగా గుర్తించారు. పప్పుపై రూ. 10 లక్షలు, ప్రభాత్‌పై రూ. 5 లక్షల చొప్పున రివార్డు ఉన్నదని పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో మరో వ్యక్తికి గాయలవ్వగా చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో సైనికుడికి కూడా బుల్లెట్ గాయం అయింది. అతన్ని చికిత్స కోసం రాంచీలోని ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ ఆపరేషన్ మొత్తం జార్ఖండ్ డిజిపి అనురాగ్ గుప్తా మార్గదర్శకత్వంలో జరిగింది.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

బాపట్ల : అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి పంగులూరు మండలం జనకవరం గ్రామంలో జరిగింది. బాపట్ల జిల్లా జనకవరం గ్రామానికి చెందిన తల్లపనేని శ్రీనాథ్(37) కరోనాకు ముందు వరకు బళ్లారిలో కౌలు వ్యవసాయం చేశాడు. అక్కడ అప్పుల పాలై వ్యవసాయాన్ని ముందుకు సాగించలేక కరోనా సమయంలో స్వగ్రామమైన జనకవరం వచ్చాడు. అనంతరం గత ఐదు సంవత్సరాల నుండి స్థానికంగా కనకవరంలోనే ఉంటూ, కౌలు వ్యవసాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా ఏడు ఎకరాలు కౌలు భూమి తీసుకొని అందులో నల్ల బర్లి, జూటు–, శనగ పంటలను సాగు చేశాడు. ఈ మూడు పంటలు సరైన దిగుబడి రాక వచ్చిన కాస్త కూడా ఇంతవరకు అమ్ముడుపోక అప్పుల పాలయ్యాడు. 30 లక్షలు వరకు అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధ భరించలేక ఇటీవల తనకున్న రెండు ఎకరాల 14 సెంట్లు– భూమిని కూడా అమ్మేసినట్టు చెప్పారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేదు. ఒకవైపు పండించిన పంట అమ్ముడు పోక, అప్పుల బాధను తట్టుకోలేక రాత్రి పొలం వెళ్లిన శ్రీనాథ్ అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన శ్రీనాథ్ కు భార్య వందన, తొమ్మిది సంవత్సరాల కుమార్తె, ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

# ఘాట్ రోడ్డులో ఘోర ప్రమాదం

### లారీ,కారు ఢీకొని నలుగురు మృతి

కడప : కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం గువ్వలచెరువు ఘాట్ రోడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు–చేసుకుంది. లారీ, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. రాయచోటి నుంచి కడపకు కారులో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గువ్వలచెరువు ఘాట్ రోడ్డు వద్దకు కారు రాగానే వెనుక వైపు నుంచి లారీ అతివేగంగా ఢీకొంది. ఆ వేగానికి లారీ కారుపై పడడంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారుపై పడ్డ లారీని తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంకా వాహనంలో ఎవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుల్లో ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పెద్ద శబ్ధంతో ప్రమాదం జరగడంతో స్థానికులు గమనించి వాహనాల వద్దకు పరుగులు తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ ఢీకొనడంతో కారులో ఉన్నవారు అందులోకి చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, స్థానికులు కలిసి వారిని కారులో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు బద్వేల్ ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. బెంగళూరు నుంచి కారులో బద్వేల్‌కు వెళుతుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ కన్నుమూత

### సంతాపం తెలిపిన జూనియర్ ఎన్టీఆర్ తదితరులు

బాలీవుడ్ నటుడు ముకుల్ దేవ్ (54) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న ఆయన ముంబయిలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారని కుటుంబసభ్యులు, సన్నిహితులు ఈ విషయాన్ని తెలియజేశారు. ముకుల్ దేవ్ మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందంటూ సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. ముకుల్ దేవ్‌తో ఉన్న అనుబంధాన్ని టాలీవుడ్ హీరో ఎన్టీఆర్ గుర్తుచేసుకున్నారు. ముకుల్ మరణించడం బాధాకరం.'అదుర్స్'లో ఆయనతోపాటు- వర్క్ చేసినప్పుడు ఆయన నిబద్ధత తెలిసింది. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నా అని ఎక్స్ వేదికగా విచారం వ్యక్తం చేశారు. ముకుల్‌ను గుర్తుచేసుకుంటూ బాలీవుడ్ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని నమ్మలేకపోతున్నట్లు- మనోజ్ బాజ్‌పాయ్ విచారం వ్యక్తం చేశారు. గొప్ప కళాకారుడని.. కాలం ఆయన్ని త్వరగా తీసుకెళ్లిపోయిందన్నారు. ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు. ముకుల్ ఆత్మకు శాంతి చేకూరాలని సోనూసూద్ పోస్ట్ పెట్టారు. 'సింహాద్రి', 'సీతయ్య', 'మాస్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను అలరించిన నటుడు రాహుల్ దేవ్ సోదరుడే ముకుల్. సీరియల్ నటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టిన ముకుల్ పలు హిందీ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 'దస్తక్'తో నటుడిగా వెండితెరకు పరిచమైన ఆయన బాలీవుడ్‌లోనే కాకుండా తెలుగు, పంజాబీ, కన్నడ చిత్రాల్లోనూ నటించారు. రవితేజ హీరోగా నటించిన 'కృష్ణ'తో విలన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ఆ సినిమా తర్వాత 'కేడి', 'అదుర్స్', 'సిద్ధం', 'మనీ మనీ మోర్ మనీ', 'నిప్పు', 'భాయ్' చిత్రాల్లో నటించారు. 2022లో విడుదలైన 'అంత్ ది ఎండ్' తర్వాత ఆయన సినిమాల్లో కనిపించలేదు.



# ప్రభాస్.. సో కూల్ మ్యాన్

### మాళవిక ఆసక్తికర వ్యాఖ్యలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ గురించి మాళవిక షాకింగ్ కామెంట్స్ చేసింది. ఆమె చేసిన కామెంట్లు- ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. వీరిద్దరూ కలిసి ది రాజాసాబ్ మూవీలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభాస్ గురించి బయట విని నిజంగా అతను చాలా సైలెంట్ గా ఉంటాడేమో.. ఎలా మాట్లాడాలి అనుకుంటూఉన్నాను. కానీ నా అంచనాలు పూర్తిగా ఫెయిల్ అయింది. ఎందుకంటే ప్రభాస్ చాలా సింపుల్ గా అందరికీ సరదాగా ఉంటారు. అంత పెద్ద స్టార్ అయినా సరే ఎలాంటి ప్రౌడ్ ఉండదు. అందరితో కలిసి సరదాగా మాట్లాడుతూ కనిపిస్తారు. ఆయన సెట్ లో ఉన్నంత సేపు సందడిగా ఉంటుంది. అస్సలు బోర్ కొట్టదు. జోక్స్ వేసి నవ్విస్తారు. ఎలాంటి వారిని అయినా ఒకే విధంగా పలకరిస్తారు' అంటూ చెప్పుకొచ్చింది మాళవిక. త్వరలోనే రాజాసాబ్ టీజర్ రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని అంటూ తెలిపింది. మారుతి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. ఫస్ట్ -టైమ్ ఇందులో ప్రభాస్ హర్రర్ సినిమాలో కనిపిస్తున్నారు. రీసెంట్ గానే డబ్బింగ్ వర్క్ స్టార్ట్ అయింది. త్వరలోనే టీ-జర్ వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే హాలిడే ట్రిప్ నుంచి ప్రభాస్ ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. వచ్చిన వెంటనే రాజాసాబ్ పనుల్లో బిజీగా గడుపుతున్నాడు.




# గేమ్‌ఛేంజర్ ఏడున్నర గంటల నిడివి

### చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు

రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వం వహించిన చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని ఉద్దేశించి చిత్ర ఎడిటర్ షమీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమా నిడివి ఏడున్నర గంటలన్నారు. శంకర్‌తో వర్క్ చేయడం తనకు మంచి అనుభూతిని అందించలేదన్నారు. గేమ్‌ఛేంజర్'కు ఎడిటర్‌గా నేను కొంతకాలం వర్క్ చేశా. నేను వర్క్ చేసినప్పుడు ఆ సినిమా నిడివి సుమారు ఏడున్నర గంటలు. దానిని నేను మూడు గంటలకు ట్రిమ్ చేశా. మూడేళ్ల తర్వాత నాకు వేరే కమిట్‌మెంట్స్ ఉండటం వల్ల ఈ ప్రాజెక్ట్ నుంచి పక్కకు జరగాల్సి వచ్చింది. దురదృష్టవశాత్తూ ఇది నాకు సరైన అనుభూతిని అందించలేదని షమీర్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'గేమ్ ఛేంజర్' నిడివి గురించి ఎడిటర్ చెప్పిన మాటలు తమని షాక్‌కు గురిచేస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు. నేను అనుకున్న దానిప్రకారం ఈ సినిమా నిడివి 5 గంటల వరకు ఉండాలి. సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సివచ్చింది. దీంతో కథ అనుకున్నవిధంగా రాలేదని శంకర్ అన్నారు.



# విజయ్ రౌడీ జనార్ధన్‌లో కీర్తి సురేశ్

'మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండి, నటనకు ప్రాధాన్యమున్న చిత్రాలను ఎంచుకున్న కీర్తి సడెన్‌గా, తన పాత్రల ఎంపిక విషయంలో రూట్ మార్చింది. తన 'వెర్షన్ 2.0' ని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నట్టు- తెలుస్తోంది. ఈ మార్పుకు నిదర్శనం విజయ్ దేవరకొండతో ఆమె నటించబోయే సినిమా 'రౌడీ జనార్దన్' అని చెప్పాలి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో దిల్ రాజు నిర్మిస్తున్న ఈ 'రౌడీ జనార్దన్' చిత్రంలో కీర్తి సురేష్ రొమాంటిక్ పాత్రలో కనిపించబోతుంది. అంతే కాదు ఈ చిత్రంలో విజయ్ దేవరకొండతో లిప్ లాక్ సన్నివేశాలు కూడా ఉండవచ్చని పుకార్లు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు కీర్తి సురేష్ ఏ హీరోతో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించలేదు. 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబుతో రొమాంటిక్ సన్నివేశాలు ఉన్నప్పటికీ లిప్ లాక్ మాత్రం లేదు. మరి, 'రౌడీ జనార్దన్' లో మాత్రం ఇది నిజం కావచ్చని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ప్రజంట్ కీర్తి ఐడియాలజీ మొత్తం చేంజ్ అయ్యింది.. తన కెరీర్‌లో ప్రయోగాలు చేయడానికి వెనుకాడటం లేదు. నెట్‌ఫ్లిక్స్ కోసం 'అక్క' అనే వెబ్ సిరీస్‌లో బోల్డ్‌గా నటించబోతున్నట్లు తెలుస్తుంది. పాత పద్ధతిలో వెళితే పని అవ్వదని గ్రహించిన ఈ అమ్మడు రూట్ మార్చినట్లు- తెలుస్తుంది.



# ప్రశాంత్ వర్మను ఆడేసుకుంటున్న నెటిజన్లు

డైరెక్టర్ ప్రశాంత్ వర్మ 'హను మాన్' సినిమాతో సంచలనం సృష్టించాడు. దీంతో వర్మ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. టాలీవుడ్ లో మాత్రమే కాదు.. బాలీవుడ్ కూడా అతని టాలెంట్ గుర్తించింది. అయితే తన డైరెక్షన్‌లో ఎనౌన్స్ చేసిన అధీర, జై హనుమాన్ ఎంత వరకు వచ్చాయో అప్డేట్ లేదు. కథ అందించిన 'మహాకాళి' కి హీరోయిన్ ఫిక్స్ కాలేదు. ప్రభాస్‌తో మూవీ అంటూ వార్తలొచ్చాయి.. ఉందో లేదో కూడా తెలియదు. మరీ హనుమాన్ డైరెక్టర్ ఏం చేస్తున్నట్లు-..? జై హనుమాన్, అధీరా ఈ రెండు సినిమాలకు కనీసం హీరో ఎవరో ఆడియన్స్‌కు తెలుసు. కానీ ఈ లేడీ ఓరియెం-టె-డ్ ప్రాజెక్ట్ 'మహాకాళి' లో ఫిమేల్ లీడ్ ఎవరో తెలియదు. ఇక హనుమాన్ జయంతి రోజున, జై హనుమాన్ మూవీ అప్డేట్ ఇస్తాడేమో, అనుకుని చూస్తున్న ఆడియన్స్‌కు పెద్ద షాక్ ఇచ్చాడు ప్రశాంత్. మూవీలకు కామ పెట్టి పీవీసీయు అనే క్లాతింగ్ వెబ్ సైట్ స్టార్ట్ చేశారు. ఇక ఈ ఎనౌన్స్ మెంట్ చూసిన మూవీ లవర్స్‌కు కోపం కట్టలు తెంచుకుంది .దీంతో నెటిజన్లు మండిపడుతున్నారు.

# సినిమాహాళ్ల బంద్ నిర్ణయం తప్పు

### పవన్ సినిమాకు ముందే ఎందుకీ దురాలోచన మండిపడ్డ మంత్రి కందుల దుర్గేశ్

జూన్ 1వ తేదీ నుంచి సినిమా హాళ్లు బంద్ చేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయంపై విచారణ చేపట్టాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రికందుల దుర్గేష్ ఆదేశిచారు. అసలు డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ సమయంలోనే ఇలాంటి నిర్ణయం ఎందుకు అని ప్రశ్నించారు. . హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు థియేటర్లు మూసి వేయాలని ఎందుకు నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమే విచారణ అన్నారు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలని హోం శాఖ ముఖ్య కార్యదర్శికి దిశానిర్దేశం చేసినట్లు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయకుండా ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారో తెలుసుకోవడం కోసమేనని అని.. సినిమా ఇండస్ట్రీకి సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సినిమా రంగానికి సంబంధించిన ఏ సమస్యనైనా సానుకూలంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించకుండా జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలని ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని హితవుచెప్పారు.. సినిమా రంగానికి సంబంధించి ఒక కొత్త పాలసీను కూడా తీసుకురాబోతున్నాం అని వెల్లడించారు.. సినీ పరిశ్రమనికి ప్రభుత్వం తరఫునుంచి పూర్తి సహకారం ఉంది... పర్సంటేజ్ పెంచాలని ఎగ్జిక్యూటర్స్ అడుగుతున్నారనేది తెలిసిందన్నారు. ఏపీ, తెలంగాణలో థియేటర్స్ అన్ని లీజుకు తీసుకొని నడుపుతున్నారు... హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ వాతావరణం ఎందుకు వచ్చిందని చాలామంది అడుగుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు..



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com